


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 29 | అక్టోబర్ | 2025 | పేజీలు : 19




# కుల వృత్తుల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట

చేపల పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు

మత్స్య సంపద అభివృద్ధికి ప్రభుత్వం 123 కోట్లు కేటాయించింది

21 లక్షల 21 వేల విలువైన 14 లక్షల 50 వేల చేప పిల్లలను గణపసముద్రంలో వదిలాం

రాబోయే రోజుల్లో ముదిరాజుల సంక్షేమానికి కృషి చేస్తాం

జిల్లాలో క్రీడా మైదానాల నిర్మాణానికి రూ5 కోట్లు

50 లక్షల తో కళ్యాణమంటప నిర్మాణానికి కృషి


సీఎం చొరవతో ముదిరాజ్ సామాజిక వర్గానికి మొట్టమొదటిసారి మంత్రి పదవి దక్కింది

రాష్ట్ర మత్య, పాడి, పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

గణపసముద్రంలో చేపల విత్తనాలు వదిలిన మంత్రి ఎమ్మెల్యే, కలెక్టర్ ఎస్పీ

గణపురంరూరల్, అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: కుల వృత్తుల బలోపేతానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాబోయే రోజుల్లో ముదిరాజుల సంక్షేమానికి కృషి చేస్తామని చేపల పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర మత్య, పాడి, పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.మంగళవారం గణపురం మిగతా 2లో..

## కోటగుళ్ళ లో జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యుల పూజలు



5 లో

## కాలసర్ప దోష నివారణ పూజలు



6 లో



2 లో

## పశు సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి

గాలికుంటు వ్యాధిని రాష్ట్రం నుంచి శాశ్వతంగా రూపుమాపాలి

రైతు, పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

పశువుల టీకాలు, రుణమాఫీ, బోనస్లతో బలపడుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి నేడు ప్రజా ప్రభుత్వం చేసి చూపుతుంది

రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



## అన్నదాత గుండెల్లో దడ

పంటలు చేతి కందే సమయాన మొంథా తుఫాన్

తుఫాన్ ప్రభావంతో పత్తి, వరి, మొక్కజొన్న పై ప్రభావం

రెండు రోజులు రైతులు వరి కోతలు చేపట్టవద్దు

వరి కోతలు చేపట్టిన రైతులు వరి తడవకుండా టార్పిలిన్ తో కప్పి తడవ కుండా జాగ్రత్తలు తీసుకోవాలి

6 లో

## దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ తో సమావేశమైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



7 లో



# అధికారులు అప్రమత్తంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**ఈనెల 27 నుండి రెండు వరకు విజిలెన్స్ వారోత్సవాలు**

**విజిలెన్స్ పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ దివాకర్ టిఎస్**




ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 28 (మేజర్ న్యూస్) : అధికారులు నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సూచించారు. ఈనెల 27 నుండి నవంబర్ 2 వరకు వారం రోజులపాటు చేపట్టిన విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని కోరారు. విజిలెన్స్ టోల్ ఫ్రీ నెంబర్ 14432 ఎక్స్, ఇంస్టాగ్రామ్, సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు.

# వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ తనిఖీలు




వరంగల్ టౌన్, అక్టోబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ పోలీసులు మంగళవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. జాగిలాల సహాయంతో అనుమానిత వ్యక్తులు, వారి బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ సతీశ్ సూచించారు. తనిఖీ ల్లో ఆర్. ఐ శివ కేశవులు, ఆర్. ఎస్. ఐ లు పూర్ణ, మనోజ్, నాగరాజు తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కుల వృత్తుల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట

మొదటి పేజీ తరువాయి..

రిజర్వాయర్ లో 14 లక్షల 50 వేల సైజు గలిగిన 21 లక్షల 21 వేల విలువైన చేప పిల్లలను నూరు శాతం సబ్సిడీపై భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్, మత్స్య సహకార సంఘాల చైర్మన్లు తదితరులతో కలిసి చెరువులో చేప పిల్లలు వదిలారు. ఈ సందర్భంగా గణపురం సంత ఆవరణలో జరిగిన సభలో మం త్రి మాట్లాడుతూ భూపాలపల్లి శాసనసభ్యులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిచిన రెండు సంవత్సరాల్లో సుమారు 450 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. గత పాలకుల హయాంలో విధ్వంసం అయిన రాష్ట్రంలోవిద్యా, ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధకి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లులోపు విద్యుత్ తో పాటు పేదలకు సన్నబియ్యం, రైతులకు రుణమాఫీ, రైతుబరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ముదిరాజ్ సామాజిక వర్గానికి మొట్టమొదటిసారి మంత్రి పదవి ఇచ్చారని తెలిపారు. చేపలు వ్యాపారం ద్వారా మత్స్యకారులు వ్యాపారులుగా ఎదగాలని తెలిపారు. మొబైల్ వాహనాలు ద్వారా చేపల విక్రయానికి 80 వాహనాలు మంజూరు చేసామని తెలిపారు. మత్స్య సంపద అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం 123 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి అజెండాతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ప్రజల సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. యువత మత్తు వదిలి గ్రౌండ్ బాట పట్టాలని జిల్లాలో క్రీడా మైదానాలు నిర్మాణానికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గణపురం చెరువులో 770 మంది మత్స్యకారులు సభ్యులు ఉన్నారని తెలిపారు. గత



సంవత్సరం 7.50 లక్షలు చేప పిల్లలు పోయాల్సి ఉండగా లక్ష మాత్రమే పోసారని అవినీతి జరిగిందని, తాను శాసన సభలో కూడా ప్రస్తావించానని విచారణ నిర్వహించి బాధ్యులైన అధికారు లపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం 14.50.లక్షల చేప పిల్లలు పోసినట్లు తెలిపారు. 2000 మంది మత్స్యకారుల కుటుంబాలు ఉన్నాయని కుటుంబాలకు ఫంక్షన్ హాలు నిర్మించాలని మంత్రిని కోరగా తక్షణమే 50 లక్ష లతో కళ్యాణ మండపం నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 58,000 ఉద్యోగాలు ఇచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎ మత్స్య సహకార సంఘాల చైర్మన్లు రాజు, మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టప్ప, శ్రీదేవి, పిఏ సిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, జిల్లా మత్స్య శాఖ అధికారి విజయకుమార్ పాల్గొన్నారు.





# పశు సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి

రేగొండ, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): పశు సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని, రాష్ట్రం నలుమూలలా పశువులలో వ్యాధులు రాకుండా చేయాలనే సంకల్పంతో గాలికుంటు వ్యాధిని రాష్ట్రం నుంచి శాశ్వతంగా రూపుమాపుతామని పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం రేగొండ మండల కేంద్రంలో జిల్లా పశు,వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పశువ్యాధుల నివారణ, గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమానికి మంత్రి శ్రీహరి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.3 కోట్ల 24 లక్షల పశువులకు రూ.54 లక్షల టీకాలు వేసామని, త్వరలోనే గాలికుంటు వ్యాధిని



పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని, కానీ ఈ ప్రజా ప్రభుత్వం వరి వేస్తే సిరి అంటూ సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. రైతు ఊపిరి పీల్చుకునేలా రుణమాఫీ అమలు చేశామని, భూపాలపల్లి నియోజకవర్గంలోనే రూ.417 కోట్ల రుణమాఫీ పూర్తయిందన్నారు. మత్స్యకారుల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, మత్స్య శాఖకు రూ.123 కోట్లు మంజూరు చేసి, వాటిలో రూ.94 కోట్లతో చేపలు, రూ.28 కోట్లతో రొయ్యలు పెంపకం చేపట్టామన్నారు. రాష్ట్రంలోని 26 వేల చెరువుల్లో నూరు శాతం సబ్సిడీతో చేపల పెంపకం కొనసాగుతోందని తెలిపారు. పాడి పశువులకు టీకాలు వేయడం అంటే అది



పశువులకే కాదు, రైతు ఆదాయానికి రక్షణ కవచం వంటిదని, పశువులు ఆరోగ్యంగా ఉంటేనే పాల ఉత్పత్తి, ఆదాయం రెండూ పెరుగుతాయన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... పశు సంపద ఉంటేనే వ్యవసాయం బలపడుతుందన్నారు. రైతులు పశువులకు సరైన మేత, పోషకాహారం అందిస్తే పాల దిగుబడి పెరుగుతుందని, వ్యవసాయంలో చేదోడు వాదోడుగా ఉంటాయన్నారు. ముఖ్యంగా ప్రతి రైతు, పాడి పశువులకు గాలికుంటు వ్యాధి టీకా తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, సింగిల్ విండో చైర్మన్ విజ్జన్ రావు, మండల పశు వైద్యాధికారి డా. మైథిలి, ఎంపిడిఓ వేంకటేశ్వర రావు, ఎమ్మార్వో శ్వేత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య, నాయినేని సంపత్ రావు, ఎర్రబెల్లి రవీందర్ రావు పలువురు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఊపందుకున్న

# కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు

### ఇంటింటా ప్రచారం చేసిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం మంగళవారం టి పి సి



సి వైస్ ప్రెసిడెంట్ అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంతో ఝాన్సీ రాజేందర్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్గూడా డివిజన్ పరిధిలో డోర్ టు డోర్ ప్రచార జోరు కొనసాగించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్



రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడు నవీన్ యాదవ్ గెలవాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తుంది అని పేర్కొన్నారు. ప్రచారం సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజలు కూడా విస్తృతంగా స్పందించి, నవీన్ యాదవ్ కి తమ మద్దతును ప్రకటిస్తున్నామని ప్రజలు ఆమెకు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు చూపిస్తున్న ఆదరణ చూస్తుంటే పార్టీ గెలుపు ఖాయమని ఝాన్సీ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ శిబిరాన్ని సందర్శించిన అసిస్టెంట్ డైరెక్టర్

### ఆప్ లో వివరాల నమోదుకై సూచన



నెక్కొండ,అక్టోబర్28 మేజర్ న్యూస్(సూర్య):నెక్కొండ మండలం గుండ్రపల్లి లో మంగళవారం నిర్వహిస్తున్న పశువుల వ్యాక్సినేషన్ శిబిరాన్ని సంబంధిత ఉన్నతాధికారులు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. పశు వైద్య జీవ విజ్ఞాన పరిశోధనా సంస్థ హైదరాబాద్ సహాయ సంచాలకులు డాక్టర్ రజిని, పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సహాయ సంచాలకులు డాక్టర్ నాగమణి శిబిరంలో వ్యాక్సినేషన్ తీరుతెన్నులను పరిశీలించారు. నెక్కొండ పశువైద్యాధికారి డాక్టర్ మమత ఆధ్వర్యంలో సాగుతున్న పశు వైద్య శిబిరంలో వివరాలు రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కోల్ చైన్ వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు.పోగులు లేని పశువులకు పోగులు వేయాలని, భారత పశుధాన్ ఆప్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. కాగా పశువైద్య శిబిరంలో నెక్కొండ మా మండల పశువైద్యాధికారి డాక్టర్ మమత మాట్లాడుతూ గాలికుంటు వైరస్ సోకడం వలన పశువులలో ఉత్పాదక శక్తి,పునరుత్పత్తి సామర్థ్యం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ వ్యాధి సంభవించడం వల్ల రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం సంభవిస్తుందన్నారు. నాలుగు నెలలు దాటిన దూడలు, పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు అనగా ఆరు నెలలకు ఒకసారి ఖచ్చితంగా గాలికుంటు టీకాలు వేయించుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది కుమారస్వామి, గోపాలమిత్రలు పాల్గొన్నారు.



# నెలవారి నేర సమీక్ష నిర్వహించిన ఎస్పీ డా.శబరిష్



### విధి నిర్వహణలో పక్షపాతం లేకుండా సమానత్వం పాటించాలి

### ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెట్టాలి

### ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్

ములుగు క్రైమ్, అక్టోబర్ 28: (మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కేంద్రం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి,ఐపీఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధినిర్వహణలో నిబద్ధతను కలిగి ఉండాలని, పక్షపాతం లేకుండా సమానత్వం పాటించాలని, బాధితులందరినీ ఒకే విధంగా చూడాలని అందరికీ న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశించారుఈ సందర్భంగా ఎస్పీ కోర్టులో ట్రయల్ లో ఉన్న కేసుల గురించి ఆరా తీసి, ప్రతికేసులోను తప్పనిసరిగా సాక్షులకు, ముద్దాయిలకు సమన్లు అందించాలని అన్నారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టు కానిస్టేబుల్ లు విధులు నిర్వహించాలని, అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్, సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి, వారిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ఉండాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్ అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని అన్నారు.పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.అదే విధంగా జిల్లాలో ఇసుక అక్రమ రవాణ పైన నిఘా ఉంచాలని అన్నారు. చెక్ పోస్టులలో సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఇసుక అక్రమ రవాణా ను కట్టడి చేయాలని ఆదేశించారు.అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి



పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు.యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలనీ ఆదేశాలు జారి చేశారు.యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కుమార్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ , సిఐ ములుగు సురేష్, సిఐ వెంకటాపురం రమేష్, సిఐ పస్రా దయాకర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ రాజు, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూరునాగారం రాజ్ కుమార్, ఎస్ఐ మంగపేట సురేష్, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, ఎస్ఐ వాజేడు సతీష్ , ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, డిసిఆర్బి ఎస్సై జగదీష్, ఐటీ కోర్ టీం, డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ఇబ్బంది పడొద్దు

### అందుబాటులో సరిపడా యూరియా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో రబి సాగు సాఫీగా అవ్వాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకూడదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం రబి సాగు నేపథ్యంలో యూరియా పంపిణి ప్రణాళిక మీద వ్యవసాయ అధికారులతో, ఫర్టిలైజర్ షాప్ యజమానుల, డీలర్ లతో మంగళ వారం కలెక్టర్ ముందస్తు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో ప్రధానంగా పండే పంటలు అయిన వరి 1,98,000 ఎకరాలు, మొక్కజొన్న 21,800 ఎకరాలు పంటల ఆధారంగా ఈ యాసంగి సీజన్లో రైతులకు సమయానికి, సరైన పద్ధతిలో ఎరువులు అందాలన్నారు. గ్రామాలను సమీపంలోని ఎరువుల దుకాణాలకు ట్యాగ్ చేసి, నియంత్రిత పంపిణీ వ్యవస్థను అమలు చేయాలని తెలిపారు. రైతు వారీగా యూరియా అమ్మకాలపై పరిమితులు విధించి, అధిక కొనుగోళ్లు నివారించాలన్నారు. రైతు రిజిస్టర్లు నిర్వహించి, ప్రతి రైతు తీసుకున్న ఎరువుల వివరాలను పర్యవేక్షించాలన్నారు.మండల, డివిజన్ వారీగా యూరియా కేటాయింపులు అవసరానుసారం నిర్ణయించాలన్నారు.ప్రైవేట్ డీలర్లకు కేటాయింపులు వారి పరిధిలో ఉన్న పంటల స్థితిగతుల ఆధారంగా ఇవ్వాలని తెలిపారు. బేసల్ డోస్లో కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించి, సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కొత్త రేక్ పాయింట్ ఏర్పాటుపై చర్చిస్తూజిల్లాకు కొత్త రేక్ పాయింట్గా నాగిరెడ్డిపల్లి కేటాయించడం జరిగిందని వరంగల్ రేక్ పాయింట్ చింతపల్లికి మారిన కారణంగా ఈ మార్పు జరిగిందన్నారు. నాగిరెడ్డిపల్లి రేక్ పాయింట్లో త్వరితగతిన ఇండెంట్లు సమర్పించి ఎరువులను జనగామ జిల్లాకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనంగా రోడ్ మూవ్మెంట్ ద్వారా యూరియా సరఫరా చేసే అవకాశాన్ని కూడా పరిశీలించి, రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని సూచించారు. సమావేశం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, అసిస్టెంట్ డైరెక్టర్, ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు, డీలర్స్ పాల్గొన్నారు





### ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి

## కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ఫిర్యాదుల కోసం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ప్రారంభం



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 28, మేజర్ న్యూస్: వరి ధాన్యం కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యల పై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ నెంబరు 7330751364 ను సంప్రదించవచ్చునని కలెక్టర్ సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సంబంధిత అంశాలపై ఫిర్యాదుల కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, పౌరసరఫరాల శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయితీ పై వ్యవసాయ పనిముట్లు

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్.28, మేజర్ న్యూస్ (సూర్య): రాయితీ పై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసా య శాఖ అధికారి విజయ నిర్మల అన్నారు.జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్స రంకు గాను వ్యవసాయ శాఖలో సబ్ మిషన్ అన్ ఆగ్రికల్చర్ మెకనైజేషన్' (ఖీఊఅక) పథకం ద్వారా సబ్సిడిలో వ్యవసాయ పనిముట్లు ఉన్నాయి. ఇందులో బ్యాటరీ స్ప్రేయర్లు -2496, పవర్ స్ప్రేయర్లు -452, రోటవేటర్లు - 178,సీడ్ కం ఫర్టి డ్రిల్స్- 36 డిస్క్ హరో/కల్టివేటర్స్ / కేజ్ వీల్స్ / ఎంబీ -ప్లవ్స్ - 222, బండ్ ఫార్మర్స్ - 9, పవర్ వీడర్స్ - 17, బ్రష్ కట్టర్స్ - 33 పవర్ టిల్లర్స్ -25 మరియు స్ట్రా బౌలర్స్ - 29 అందు బాటులో ఉన్నాయని ఖఇ, ఖీఖీ మరియు మహిళా రైతులకు 50 శాతం రాయితీతో, మిగితా రైతులకు 40 శాతం రాయితి పై కలవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. కావలసిన పత్రాలు:- పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సి, తో పాటు దరఖాస్తు ఫారం నింపి సంభందిత మండల వ్యవసాయ కార్యాలయంలో సమర్పించి సద్వినియోగం చేసుకోగలరని అధికారి పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ పై అవగాహన అవసరం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద







వరంగల్, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అవగాహన అవసరమనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి నవంబరు 2వ తేదీ వరకు విజిలెన్స్ మనందరి బాధ్యత అనే థీమ్తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకువిజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పై అవగాహన కల్పించడం, అటవీ శాఖ సహకారంతో విజిలెన్స్ అంశంపై విరివిగా మొక్కలు నాటడం, పబ్లిక్ సెక్టార్ , బ్యాంకులలో నైతిక పద్ధతులు, పారదర్శకతను ప్రోత్సహించడం, ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, విజిలెన్స్ ఉద్యోగులు, విద్యార్థులతో వాకథాన్, ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్లో అవినీతి నిర్మూలనపై విద్యార్థులచే క్విజ్ పోటీలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్రత, పారదర్శకతను ప్రోత్సహించడంలో ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులను పాల్గొనేలా చేయడం, అవినీతి అవకాశాలను తగ్గించడానికి వ్యవస్థలు, ప్రక్రియలను బలోపేతం చేయడం, అవినీతి రహిత సమాజం కోసం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. దేశ సమగ్రత, చేసే పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం, సంక్షేమ పథకాలను ప్రజలకందించి వాటి అమలు సక్రమంగా అమలయ్యేలా చూడడం, వాటిపై మరింత దృష్టి సారించాలన్నారు. అయితే ప్రజలకు జవాబు దారీతనంగా ఉన్నప్పుడు చేసే పనికి సార్థకత ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ విధుల్లో బాధ్యతాయుతంగా పనిచేయాలని, అవినీతికి అవకాశం ఇవ్వరాదన్నారు. ఎక్కడ అవినీతి ఉంటుందో ఆ వ్యవస్థకే వేరు కుళ్లు సోకిన విధంగా ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. అందుకు అవకాశం ఇవ్వకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ద్వారా రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ ప్రాంతీయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు అలెర్ట్ గా ఉండాలి




### రాబోయే 2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,అక్టోబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: రానున్న రెండు రోజులు తుఫాన్ ప్రభావం వల్ల అధికారులు అలెర్ట్ గా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,అదనపు కలెక్టర్ జి సంధ్య రాణి ప్రభుత్వ ఆదేశాల మేరకు వాతావరణ శాఖ హెచ్చరికల ననుసరించి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో పాటు జిల్లా ప్రత్యేక అధికారులు ,ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారుల తో ముందస్తు జాగ్రత్త చర్యల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. తుఫాన్ ప్రభావం కారణంగా ఖరీప్ సీజన్ లో తుఫాన్ ప్రభావాన్ని బట్టి రెండు రోజులు రైతులు వరి కోతలు చేపట్టవదని, ఇప్పటికే వరి కోతలు చేపట్టిన రైతులు వరి తడవకుండా టార్పాలిన్ తో కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామపంచా యతీ పరిధుల్లో పంచాయతీ సెక్రటరీలు గ్రామాలలో టాం టాం వేయించా లని, అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి రైతులకు ముఖ్య సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. జిల్లాలోని రైతుల పంట విస్తీర్ణం, ఆ విస్తీర్ణంలో ఏ పంటలు ఏ మేరకు వేశారో కూడా మండల అగ్రికల్చర్ అధికారులు నివేదికలు తయారు చేయాలన్నారు. తద్వారా వాటి ఆధారంగా పిపిసి సెంటర్లకి వరి ధాన్యం, జొన్న,మొక్కజొన్న,కాటన్ ఏ మేరకు , ఏ ఏ పిపి సి సెంటర్లకు రావచ్చు అనేది ముందస్తు ప్రణాళికలు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద నివేదికలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకో



వాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను బట్టి ఎప్పటికప్పుడు రైతులకు వరి కోతల చేపట్టుటల్లో మెలకువలు తెలియజేయాలని, అదేవిధంగా పిపిసి సెంటర్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. పిపిసి సెంటర్ల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. ఏ పి పి సెంటర్లకు ఎక్కువ మొత్తం ధాన్యం కొనుగోలు కు ఏ ఏ మండలాల నుండి రావచ్చు, ముందస్తు వరి కోతలు వచ్చే మండలాలకు గుర్తించి అన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కువ ధాన్యం వచ్చే పి పి సి సెంటర్లను గుర్తించి అన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పిపిసి సెంటర్లు రోడ్లకు ఇరువైపులా ఉండకూడదని రైతులకు రవాణా సౌకర్యం ఉండే ప్రాంతాలలో పి పి సి సెంటర్లు ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ కి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచన తో ప్రణాళికల కు అనుకూలంగా పిపిసి సెంటర్లను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం పిపి సెంటర్లు 257 కాగా ఐకెపి సెంటర్లు 105 పిఎసిఎస్ 142 ఏపీ సీఎల్ 9, మెప్మా ఒకటి గా ఉన్నాయని తెలిపారు. ఈ సెంటర్లలో మౌలిక వసతుల కల్పన తోపాటు ప్యాడి క్లీనర్స్, బాడీ మాయిచ్చర్ మిషన్స్ , టార్పాలిన్స్ గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, పిపి సెంటర్లలో ముందస్తు వైద్య సౌకర్యాల నిమిత్తం ఆశ వర్కర్ తో పాటు ఏఎన్ఎం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. డిసిఎస్ ఓ కార్యాలయంలో హెల్ప్ డేస్ ఏర్పాటు చేసి హెల్ప్ లైన్ నెంబర్ 7995050785 రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు.జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అలర్ట్ గా ఉందని తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ఎలాంటి సంఘటన జరగకుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఆర్టీసీ మరియు స్కూల్ పిల్లల విషయంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియపరుస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవా ల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ తహసిల్దార్లు, మండల అగ్రికల్చర్ అధికారులు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, డి సి ఓ నీరజ, డి సి ఎస్ ఓ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీఎంవో సురేఖ, డి ఎం మార్క్ ఫైడ్ రంజిత్, జిఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి, డి యం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

### వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ సత్య శారద

### శంభునిపేట్ ప్రభుత్వ హైస్కూల్లో కలెక్టర్ సమీక్షా సమావేశం

గీసుగొండ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లాలోని శంభునిపేట్ ప్రభుత్వ హైస్కూల్లో మంగళవారం జరిగిన ఎంఈఓలు,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంల సమీక్షా సమావేశానికి కలెక్టర్ డా. సత్యశారధ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి పాఠశాలను ఎఫ్ఎల్ఎన్,ఎల్ఐపి కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ సందర్శించి పరిశీలించిన అంశాలను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా ఆన్లైన్లో అప్డేట్ చేయాలనీ సూచించారు.ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం,అంకెల పట్ల అవగాహన అర్ధమెటిక్ స్కిల్స్ వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి రిమీడియల్ క్లాసులు నిర్వహించాలనీ ఆదేశించారు.అలాగే, డిజిటల్ ప్లాట్ఫార్మ్ అయిన ఖాన్ అకాడమీ,ఫిజిక్స్



వాల్లా వెబ్సైట్లు ద్వారా విద్యార్థులకు డిజిటల్ పాఠాలు అందించడంతో పాటు,ఆన్లైన్ యాప్ల ద్వారా ప్రాక్టీస్ చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమాలు, మొక్కల నాటడం



ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహించి,వాటి వివరాలను ఈకో క్లబ్ – మిషన్ లైఫ్ పోర్టల్ లో ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రతి పాఠశాలలో లైబ్రరీ పీరియడ్ను క్రమం తప్పకుండా నిర్వహించి,విద్యార్థులు పుస్తకా లు చదివే అలవాటు పెంచుకునేలా ప్రోత్సహిం చాలనీ అన్నారు.ప్రత్యేకంగా ఎస్ఎస్సి విద్యార్థుల కోసం స్పెషల్ క్లాసులు నిర్వహించి 100 శాతం ఫలితాలు సాధించేందుకు ప్రతి సబ్జెక్ట్ టీచర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.వరంగల్ జిల్లాను రాష్ట్రంలో ముందువరుసలో ఉంచేలా అన్ని విద్యా కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని, అలాగే అన్ని అకడమిక్ అంశాలను ఆన్లైన్లో అప్డేట్ చేయాలని కలెక్టర్ డా. సత్యశారధ సూచించారు.ఈ కార్యక్రమం లో డి ఇ ఒ రంగయ్య నాయుడు, ఎఎంఒ సుజన్ తేజ,డి సి ఇ బి సెక్రటరీ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# కోటగుళ్ళ లో జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యుల పూజలు



గణపురం: రూరల్ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మంగళవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె తల్లి,దండ్రులు కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశిష్టతను వారికి వివరించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎస్పీ కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



# ఇందిరమ్మ ఇండ్లబిల్లుల చెల్లింపులో కొత్త కొర్రీలు

**బిఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ మొర్రిరాజు యాదవ్**




జెడిమల్లంపల్లి, అక్టోబర్ 28( మేజర్ న్యూస్ సూర్య)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులో కొన్నికొత్తగాకొర్రీలు పెట్టడం జరుగుతుందని మొర్రిరాజు యాదవ్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని చెప్పి అందులో అనేక అవక తవకలుజరిగాయి అంటే మళ్లీ లబ్ధిదారుల ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పుడు స్లాబ్ పడి ఇల్లు పూర్తయ్యే సమయంలో మూడో విడతలో రెండులక్షల రూపాయల్లో లో నుండి 60 వేల రూపాయలు ఉపాధి హామీ పథకం కింద ఇస్తామనడం ద్వారా ఈ ప్రభుత్వం లబ్ధిదారులను మోసం చేసినట్టు అవుతుంది. ఇలా చేయడం చాలా దురదృష్టకరం. దీని ద్వారా లబ్ధిదారుల మీద భారంపడి అనేకమంది ఇబ్బందులకు గురి అవుతారని ఇప్పటికే కొంతమందికి డబ్బులు పడక ఇబ్బంది పడుతుంటే అప్పుచేసి మరి ఇల్లు కట్టుకున్న వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 60 వేల రూపాయలు ఉపాధి హామీ పథకం ద్వారాఇవ్వాలన్న నిర్ణయాన్నిప్రభుత్వం మరొకసారి పునరాలోచనచేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉపాధి.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక




గీసుకొండ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) జిల్లా స్థాయి స్కూల్ గేమ్ ఆఫ్ ఫెడరేషన్ హ్యాండ్ బాల్ పోటీలో గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో కలశాల ప్రిన్సిపాల్ శోభా దేవి,వైస్ ప్రిన్సిపాల్ చందా రమణకర్ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గేమ్ ఇన్చార్జ ఆఫీసర్ పి.ప్రసాద్,విద్యార్థులు పాల్గొన్నారు.

## పేరుకు పోయిన వ్యర్థాలు తొలగింపు



కాళేశ్వరం అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరా గోదావరి తీరం వద్ద మంగళవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ పనులు నిర్వహించారు. గోదావరి తీరం వద్ద భక్తులు వదిలేసిన దుస్తులు వ్యర్థాలు అపరిశుభ్రంగా మారి పేరుకపోయి దుర్గంధం వెదజల్లడంతో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో పారిశుద్ధ సిబ్బంది వ్యర్థాలను తొలగించి డంపింగ్ యార్డ్ కు చేరవేశారు.



# ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మంజూరు చేసిన ఎంపీ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 28,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లులో గ్రామ ప్రజలు జాతీయ రహదారిని గ్రామప్రజలు దాటుతున్న క్రమంలో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు మృత్యు వాత పడుతున్నారు.ఈ విషయాన్ని గ్రామ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీయకుపోగా వారు స్పందించి ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేయించారు.మంగళవారం బ్రిడ్జ్ పనులుప్రారంభ మయ్యాయి.ఈ సందర్భంగా కడియం యువసేన సోషల్ మీడియా ఇంచార్జ్ బాస్కుల సమ్మయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యను తీర్చాలని అడిగిన వెంటనే స్పందించి ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ను మంజూరుచేయించిన ఎంపీ,ఎమ్మెల్యేలకు సమ్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా గ్రామంలో కులాల వారిగా కమ్యూనిటీ హాల్లు ఇవ్వడంతో పాటు అంతర్గత సీసీ రోడ్లు కూడా మంజూరు చేయించిన ఎంపీకి, ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు రుణపడి ఉన్నారని తెలిపారు.గత 15 సంవత్సరాలలో నియోజకవర్గం అభివృద్ధిలో వెనుమబడి ఉందనికడియం కుటుంబంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, మార్కెట్ మాజీ డైరెక్టర్ మాదిరెడ్డి రాఘవరెడ్డి,యూత్ కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, నాయకులు చేపూరి ప్రభాకర్,ఆకుల నాగరాజు,గాండ్ల గణేష్,ఆకుల బుగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యం



ములుగు క్రైమ్, అక్టోబర్ 28: (మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కేంద్రం గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ శాఖ అద్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి తూల రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు వాడటం వల్ల అనేక అనర్థాలకు దారితీస్తుందని మత్తు పదార్థాల వాడడం వల్ల యువత భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభించి ఐదేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలో వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మత్తు నిర్మూలన పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి.జిల్లా కమ్యూనిటీ ఎడ్యుకేటర్ దుప్పటి అనూష, కళాకారులు విద్యార్థిని విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# కాలసర్ప దోష నివారణ పూజలు



కాళేశ్వరం అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం లో కార్తీకమాసం పురస్కరించుకొని అనుబంధ దేవాలయమైన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వద్ద భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి కాలసర్ప దోష నివారణ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు.

# అన్నదాత గుండెల్లో దడ



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 28, మేజర్ న్యూస్: వరుణుడు అన్నదాతను దడ పుట్టిస్తున్నాడు. మొంథా తుఫాన్ కారణంగా ఆకాశం మేఘావృతమై ఉండగా కొని ప్రాంతాలలో వర్షం కురిసింది. మరో రెండు రోజులు తుఫాన్ ప్రభావం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈనేపథ్యంలో మొంథా తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. తుఫాన్ ప్రభావాన్ని బట్టి రెండు రోజులు రైతులు వరి కోతలు చేపట్టవద్దని, ఇప్పటికే వరి కోతలు చేపట్టిన రైతులు వరి తడవ కుండా టార్పాలిన్ తో కప్పి తడవ కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ పరిధుల్లో పంచాయతీ సెక్రటరీలు గ్రామాలలో టాంటాం వేయించాలని, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి రైతులకు ముఖ్య సమాచారాన్ని అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను బట్టి ఎప్పటికప్పుడు రైతులకు వరి కోతల చేపట్టుటల్లో మెలకువలు తెలుపాలని, పిపిసి సెంటర్లలో మౌళిక వసతులు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పిపిసి సెంటర్ల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు.

## పంటలకు ప్రతికూలం ...

వానాకాలంలో సాగైన పంటలకు ప్రస్తుత వానలు ప్రతికూలంగా మారుతున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం పత్తి, వరి పంటలు చేతికందుతుంది. ఈ సమయాన తుఫాన్ ప్రభావంతో వర్షం వల్ల పంట నేల వాలే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. పత్తి పంటలో కాయలోకి నీరు చేరి రంగు మారే అవకాశం ఉంటుందని ఆవేదన చెందుతున్నారు. అసలే దిగుబడి పడిపోగా ఇప్పుడు రంగు మారితే మద్దతు ధర దక్కే అవకాశం లేదని చెబుతున్నారు. ఆరబెట్టిన మొక్కజొన్న కూడా రంగు మారే ప్రమాదముంది.ఉమ్మడి జిల్లా లో వరి కొతలు కొన్ని చోట్ల మొదలు పెట్టారు. మిగితా చోట్ల వరి పొట్ల దశ నుంచి కోత దశకు చేరడంతో తాజా వర్షాల కారణంగా కోతలు వాయిదా వేస్తున్నారు.



# దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ తో సమావేశమైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 28,మేజర్ న్యూస్(సూర్య):హైదరాబాద్ చేనేత భవన్ లోని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధి పై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ఐఏఎస్ అలాగే దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ ఐఏఎస్, ఇతర అధికారులతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అతి ప్రాచీనమైన, ప్రాముఖ్యత కలిగిన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులను కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి 5కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఆలయ ఆవరణలో ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆలయ అర్చకుల నియామకానికి సంబందించిన ఫైల్ పెండింగ్ లో ఉందని వెంటనే అర్చకుల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఆలయ సందర్శనకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అలాగే మరో ప్రాచీన ఆలయం అయిన జీడికల్ రామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సైతం 5కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. వచ్చే నెల 4నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని వెల్లడించారు. అదేవిధంగానవాబ్ పేట కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించిన 1.03 కోట్ల





పనుల ప్రతిపాదనల ఫైల్ పరిపాలన అనుమతి కోసం పెండింగ్ లో ఉందని వెంటనే 1.03 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు ఇవ్వాలని కోరారు. ఆలయ ఆవరణలో ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు కోతుల బెడద అధికంగా ఉన్నందున సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు తిరుమలనాథ స్వామి ఆలయానికి సంబందించిన 1.09 ఎకరాల దేవాదాయ శాఖ భూమి అన్యాక్రాంతం కాకుండా మున్సిపాలిటీకి లీజుకు అనుమతి ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీకి లీజు ఇవ్వడం ద్వారా ఆలయ భూమిని రక్షించడంతో పాటు ప్రజలకు ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని జీడికల్ – రామచంద్ర స్వామి ఆలయం, చిల్పూర్ – బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం, స్టేషన్ ఘనపూర్ – తిరుమలనాథ స్వామి ఆలయం, నవాబ్ పేట – కోదండ రామస్వామి ఆలయం, చిన్నపెండ్యాల – లక్ష్మి నరసింహ స్వామి ఆలయం, జఫర్ గడ్ – లక్ష్మి నరసింహ స్వామి ఆలయాలకు చెందిన భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం, అక్రమణలకు గురి కాకుండా సర్వే చేసి హద్దులు నాటడంతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఇతర దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## అభిరామ్‌కు మంత్రి శ్రీహరి చేతుల మీదుగా సన్మానం

గణపురంరూరల్, అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన పసునూటి అభిరామ్ ఇటీవల నిర్వహించిన సీఎం కప్ 2024 – 25లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలో పాల్గొని విజయం సాధించగా మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సైక్లింగ్ క్రీడాకారుడు అభిరామ్ ను శాలువాతో సన్మానించారు. ప్రస్తుతం అభిరామ్ గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఆదర్శ మోడల్ పాఠశాలలో 9వ తరగతిలో విద్యనభ్యసిస్తున్నాడు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... క్రీడా రంగంలో ప్రతిభ చూపుతున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వం పూర్తి స్థాయి ప్రోత్సాహం అందిస్తుందని, ఆర్థిక పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుందని హామీ ఇచ్చారు.

## ఎంజీఎం ఆసుపత్రి సూపరిండెంట్ గా హరీష్ చంద్రారెడ్డి

వరంగల్ టౌన్ , అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్గా డాక్టర్ హరీశ్ చంద్రా రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల ఎంజీఎం ఆసుపత్రిలో రోగులు ఇబ్బందులు పడుతున్న విషయాలపై మీడియాలో వరుస కథనాలు రాగా ప్రభుత్వం సీరియస్ గా ఎంజీఎం పై దృష్టి సారించింది. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం ఒకే ఆక్సిజన్ సిలిండర్ ను ఇద్దరు బాలురకు అమర్చిన విషయం సూర్య దినపత్రికలో వార్తగా ప్రచురితం అయింది. దీంతో వెంటనే ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకుని ఆయన స్థానంలో కొత్తగా హరీష్ చంద్రారెడ్డి ని నియమించారు.

# నాలుగేళ్ల చిన్నారి అత్యాచార ఘటన పై విచారణ చేసిన అధికారుల బృందం

నర్సంపేట అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా కానాపురం మండలం గొల్లగూడెం తండా లో జరిగిన నాలుగేళ్ల చిన్నారి అత్యాచార ఘటనపై తెలంగాణ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు అధికారుల బృందం జాయింట్ డైరెక్టర్ మోతి, ఆర్జెడి ఝాన్సీ, డిడబ్ల్యుఓ రాజమణి, డిటిడిఓ సౌజన్య డిసిపిఓ మధురిమ,డి సి పి ఓ ఉమా, ముందుగా నర్సంపేట ఏరియా హాస్పిటల్ ను సందర్శించి సంబంధిత డాక్టర్లను చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారిని పరామర్శించి చిన్నారి తల్లికి మనోధైర్యం నింపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున 100000/– ఆర్థిక సహాయంకు గాను తక్షణమే 25000/– కాంపెన్సేషన్ చెక్కును బాధిత కుటుంబానికి అందజే శారు అందించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు వెల్లడిం చారు. అనంతరం గొల్లగూడెం తండాలోని అంగన్వాడి సెంటర్ ను పరిశీలిం చారు అక్కడ పరిస్థితులను స్థానిక ప్రజలను,అంగన్వాడి పిల్లలను,పిల్లల తల్లిదండ్రులు అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనకు తారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని అంగన్వాడీ సెంటర్లో అన్ని నిబంధనలకు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు





**పోలీసులకు వైద్యులకు మధ్య వాగ్వాదం......?**

నాలుగేళ్ల చిన్నారికీ చికిత్స అందించే విషయంలో పోలీసులకు వైద్యులకు మధ్య వాగ్వాదం జరిగినట్టు తెలుస్తుంది. చికిత్స నిమిత్తం హాస్పిటల్కు వచ్చిన చిన్నారికీ అదే రోజు రాత్రి కనీసం ఫస్ట్ కూడా చేయనట్టు సమాచారం ఈ విషయాన్ని అడుగగా పోలీసులకు వైధ్యులకు కొంత వాగ్వాదం జరిగినట్లు సమాచారం.









## సంక్షేమ పథకాల అమలు అభివృద్ధిలో ఎంపీడిఓ లు కీలక భూమిక పోషించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28,మేజర్ న్యూస్ (సూర్య) :క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.గ్రూప్ వన్ ద్వారా జిల్లాకు కేటాయించబడి శిక్షణా పూర్తి చేసుకున్న మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు మహబూబాబాద్ డి.సుస్మిత, చిన్న గూడూరు ఎం. సుజాత, నరసింహులపేట వై .అంజలి, గంగారం డి.వైష్ణవి, బయ్యారం డి.దీపిక లు విధులలో చేరారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు అభివృద్ధిలో కీలక భూమిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు పోషించాలని అందుకు నిబద్ధత, సేవ భావంతో విధులు నిర్వహించి జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ కొత్తగా చేరిన ఎంపీడీవోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య ప్రణాళిక అధికారి పురుషోత్తం, ఉన్నారు.

## కొత్త మైనింగ్ ప్రాజెక్ట్ ల అనుమతికి జిల్లా సర్వే నివేదిక తప్పనిసరి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: కొత్తగా మైనింగ్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలన్న జిల్లా సర్వే నివేదిక తప్పనిసరని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన మైనింగ్, జియాలజీ శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ సర్వే రిపోర్ట్ సర్వే కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఫారెస్ట్ అధికారి అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, మైనింగ్ అధికారి రవి శంకర్, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమా, పర్యావరణ,ఇరిగేషన్,గ్రౌండ్ వాటర్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా మైనింగ్ ప్రాజెక్ట్ లకు అనుమతి ఇవ్వాలన్న జిల్లా సర్వే నివేదిక తప్పనిసరి అని,జిల్లా పరిధిలో లభ్యమయ్యే సహజ వనరులు, ఇసుక, రాయి, బొగ్గు తదితర మైనింగ్ కార్యకలాపాలను పర్యావరణ పరిరక్షణ నిబంధనల ప్రకారం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. డిఎస్ఆర్ నివేదిక సిద్ధీకరణలో ప్రతి మండల స్థాయిలో భూసర్వే, జియాలజికల్ సర్వే డేటా ఆధారంగా సమగ్రమైన సమాచారాన్ని చేర్చాలని సూచించారు. మానవ, పర్యావరణ సమతౌల్యం దృష్ట్యా మైనింగ్ కార్యకలాపాలు నియంత్రితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ మైనింగ్ జరగకుండా తహసీల్దార్, మైనింగ్ అధికారులు సమన్వయంతో పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. డి ఎస్ ఆర్ రిపోర్ట్ తుది రూపు దిద్దుకున్న తర్వాత జిల్లా పోర్టల్ లో 21 రోజులు పెట్టిన తరువాత దాన్ని రాష్ట్ర స్థాయి కమిటికి ఆమోదం కోసం పంపవలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఏడి సర్వే ల్యాండ్ అధికారి, టీజీఎండిసిపిఓ వర్ధన్ సిపిఓ ఇన్చార్జ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .



# విద్యార్థులు బాగా చదవాలి



## మీ ఆరోగ్య పరిరక్షణ కె హెల్త్ కార్డు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

లింగాల ఘనపూర్, అక్టోబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం ఉన్నత మైన చదువు, మెరుగైన పౌష్టికాహారం అందిస్తున్నదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం లింగాల ఘనపూర్ లోని కేజీవీబీ విద్యార్థులకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ట్రంకు పెట్టెలను పంపిణి చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరాల ను పరిగనిస్తూ ట్రంకు పెట్టెలను పంపిణి చేస్తున్నామన్నారు.దీని ద్వారా ఎవరి వస్తువులు వారు సపరెట్ గా, భద్రంగా పెట్టుకోవచ్చాన్నారు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశిస్తూ చక్కగా ఒక ప్లాన్ ప్రకారం గా ప్రిపేర్ కావాలన్నారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ హెల్త్ కార్డు ఇచ్చామని దానిలో నమోదు చేసిన పరీక్షలన్ని చేస్తారని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు చదువు తో పాటు ఆరోగ్యాన్ని కుడా కాపాడు కోవాలన్నారు.పరీక్షల లో వచ్చిన రిపోర్ట్ లకు అనుగుణంగా మెడికల్ అధికారులు ఇచ్చిన మందులను వాడాలన్నారు.తల్లిదండ్రులకు హెల్త్ కార్డు లను చూపించి మీ ఆరోగ్యం



మీద వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం నెల్లుట్ల లోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని,సరిపడా టార్పాలిన్ లు, తేమ కొలిచే యంత్రాలు మొదలగునవి సమకూర్చమన్నారు.కొనుగోలు అయిపోయిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు ట్యాగ్ చేసిన మిల్లు కి తరలిస్తున్నారని, రైతుల కు త్వరగా నగదు చెల్లించేందుకు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని ధాన్యం కొనుగోలు సెంటర్ లను ఆన్లైన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని వరికోత ల ఆధారంగా ఫిజికల్ గా కుడా అన్ని వసతులతో ప్రారంభించేందుకు కొనుగోలు సెంటర్ లు సిద్ధం గా ఉన్నాయన్నారు. తుఫాను నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరించినందున రైతులు అందుకు అనుగుణంగా వరి కోత లను చేసి కొనుగోలు సెంటర్ లకు తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, జీసీడి వో గౌసియా, స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ఎంజెపి గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### పాఠశాలలో వసతులను గురించి ఆరా తీసిన కలెక్టర్

ఆత్మకూరు ,అక్టోబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా గూడెప్పాడ్ వద్ద ఉన్న ఆత్మకూరు మండలం పెద్దాపూర్ కు సంబంధించిన మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 8, 9, 10వ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. వారి విద్యా ప్రగతిని, పాఠశాల వసతులను గురించి విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని





అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలోని కిచెన్ షెడ్ ను పరిశీలించి వంట నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ వెంట ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రక్తదానం.. ప్రాణదానంతో సమానం

## బెటాలియన్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం

## 5వ బెటాలియన్ లో మెగా రక్తదాన శిబిరం





గోవిందరావుపేట, అక్టోబర్ 28 (మేజర్ న్యూస్ సూర్య) : రక్తదానం ప్రాణదానంతో సమానమని 5వ బెటాలియన్ కమాండెంట్ కే సుబ్రహ్మణ్యం తెలిపారు. తెలంగాణ స్పెషల్ పోలీస్ ఐదవ బెటాలియన్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా విచ్చేసి రక్తదానం యొక్క గొప్ప దనాన్ని బెటాలియన్ సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ సిబ్బంది 50 మంది పోలీసులు రక్తదానం చేయడం జరిగింది. ములుగు డిస్టిక్ హాస్పి టల్ నుంచి వచ్చిన సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని బెటాలి యన్ సిబ్బంది నుండి రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు అనిల్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు -సాయిబాబు, వెంకటేశ్వర్లు, ఇతర బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.



# తాడిచర్ల యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



## మండల యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి

మల్హార్,అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో తాడిచర్ల నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటి ఎన్నిక మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్ సూచనల మేరకు ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. తాడిచర్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఇందారపు రాకేష్, ఉపాధ్యక్షులు రావుల రాకేష్, ప్రధాన కార్యదర్శి బొంతల అశోక్,కార్యదర్శి తాండ్ర వంశీ, కోశాధికారి బొబ్బిలి రాము, అధికార ప్రతినిధి ఇందారపు రంజిత్, ప్రచార కమిటీ కన్వీనర్ గుగ్గిళ్ల రాజ్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు మల్క ప్రకాష్ రావు, వొన్న తిరుపతి రావు, మాజీ సర్పంచ్ అశోక్ రావు, జిల్లా జనరల్ సెక్రటరీ మండల రాహుల్, గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య, నాయకులు ఇందారపు ప్రభాకర్, బొబ్బిలి రాజు, అర్ని ఉదయ్, రావుల ఆంజనేయులు,తిర్రి సమ్మయ్య, కుంట సదానందం,మేనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి



జఫర్ గడ్, అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: నవంబర్ 1న హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ జిల్లా ఇన్చార్జ్ బోడ సునీల్ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆత్మగౌరవ నిరసన సన్నాక సమావేశ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గాదెపాక మహేందర్ మాదిగ అధ్యక్షత నిర్వహించారు సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి కాదు యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటాం అన్నిటికన్నా భారత రాజ్యాంగ మీద దాడి జరుగుతుంది ఈ ఇలాంటి ఘటన పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తూ తక్షణమే ఢిల్లీ ప్రభుత్వం రాకేష్ కిషోర్ అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో అన్ని గ్రామాల నుంచి దళితులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోఎమ్మెస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రడపాక ఆదాం మాదిగ, మండల అధ్యక్షులుఇల్లందుల రాంబాబు మాదిగ , జిల్లా నాయకులు గంగాధరి రవీందర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మారపల్లి బాబు, తాటికాయల ప్రవీణ్, మిస్ సెట్ మండల నాయకులుఇల్లందుల యాకన్నాధం,తాటికాయల యాదగిరి ,గబ్బుట వెంకన్న,తాటికాయల రామస్వామి,బొడ్డు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కి తరలింపు

## పలు కేసులలో కోర్టుకు హాజరు కాని వ్యక్తులు

## మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచిన - ఎస్ఐ రమేష్

పలిమెల అక్టోబర్ 28 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం లో పలు కేసులలో కోర్టుకు హాజరు గాని ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కు తరలించమని ఎస్ఐ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని సర్వాయ్ పేట గ్రామానికి చెందిన దుర్గం లక్ష్మయ్య మరియు బౌతు వెంకటయ్యలు వారి మీద ఉన్న కేసులకు కోర్టులో హాజరు కానందున మెజిస్ట్రేట్ వారి మీద వారెంట్ జారీ చేయడంతో వారిని పట్టుకుని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వారిని రిమాండ్ చేస్తూ పరకాల సబ్ జైలుకు తరలించడం జరిగిందని ఒక ప్రకటనలో ఎస్సై రమేష్ తెలిపారు.

# మరిపెడ ఎస్ హెచ్ ఓ గా వీరభద్రరావు




మరిపెడ,అక్టోబర్ 28,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ గా ఈ వీరభద్రరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కమలాపూర్ పిఎస్ లో విధులు నిర్వహించిన వీరభద్రరావు బదిలీపై మరిపెడకు వచ్చారు.ఈ సందర్భంగా మరిపెడ పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతన ఎస్ హెచ్ ఓ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా మరిపెడలో ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వహించిన బొలగాని సతీష్ బదిలీపై మహబూబాబాద్ హెడ్ క్వార్టర్స్ కు వెళ్లారు.

# కపాస్ కిసాన్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారిణి బొల్లపెల్లి శ్రీజ




మల్హార్, అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని రైతులు దళారుల దోపిడికి గురికాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి బొల్లపెల్లి శ్రీజ తెలిపారు. మంగళవారం రైతులు సాగు చేసిన పత్తి పంటలను పరిశీలించి మాట్లాడారు. రైతులు కిసాన్ యాప్ నందు స్లాట్ బుకింగ్ కోసం ఏఈఓ దగ్గర తమ మొబైల్ నెంబర్ తప్పుగా ఉంటే అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ప్లేస్టోర్ ద్వారా కపాస్ కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని పంట సాగు వివరాల్లో ఉన్న నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని అన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకోరాని రైతులు సిఎస్సి సెంటర్, మీసేవా, తమ క్లస్టర్ ఏఈఓ దగ్గర స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసుకున్న తేదిన రైతులు పత్తి పంట ను సిసిఐకి పోవడానికి వీలు కాని యడల తమ బుకింగ్ కాన్సిల్ చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. పత్తి పంట ఎంఎస్పీ ధర 2025 వానకాలం కు మధ్యస్థ – స్టేపుల్ పత్తి 7710/–పొడవైన స్టేపుల్ పత్తి 8110/–సిసిఐ ద్వారా ఎమ్మెస్పీ ధర పొందడానికి రైతులు పత్తి యొక్క తేమ శాతం 12 శాతం మించి ఉండకుండదని తెలియజేశారు.

## హైనా దాడిలో బర్రె దూడ మృతి



జఫర్ గడ్, అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: హైనా దాడిలో బర్రె దూడ మృతి చెందిన సంఘటన మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు గ్రామానికి చెందిన ఎర్ర నాగలక్ష్మిసోమవారం రాత్రి బర్రె దూడను పొలం దగ్గర కట్టేసి వచ్చినారు. ఉదయాన పాలు పిండడానికి పోగానే దుడ్డే మృతి చెంది ఉండడంతో హైనా దాడిగా గుర్తించి ఫారెస్ట్ అధికారులకు దాడి సమాచారం ఇవ్వడంతో ఎఫ్ఆర్ఓ కొండల్ రెడ్డి, అధికారులతో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించారు.రైతులకు జాగ్రత్తగా పశువులను కాపాడుకోవాలని సూచనలు ఇచ్చినారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన వారిలో ఫారెస్ట్ ఆఫీసర్ జరీనా, చైత్ర, అంజ య్య, పశు వైద్యాధికారి రజిత, సంతోష్ మోహన్ తదితరులు ఉన్నారు

## తాడిచర్ల జిపి ని తనిఖీ చేసిన డిపిఓ



మల్హార్, అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని డిపిఓ శ్రీలత మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి ని పారిశుధ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణతో పాటు, వాటర్ ట్యాంకులు శుభ్రం చేయాలని సూచించారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శ్రమదానం

### రోడ్లపై గుంతలు పూడ్చివేత

జఫర్ గడ్, అక్టోబర్ 28 మేజ న్యూస్ సూర్య: సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని హనుమకొండ దర్వాజా వద్ద గుంతల మయంగా ఏర్పడిన రోడ్లను సిపిఎం పార్టీ నాయకులు శ్రమదానం చేసి గుంతలను పూడ్చడం జరిగింది. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ నిత్యం ఏ రోడ్డు అనేకమంది ప్రయాణికులు కార్మికులు, రైతులు, కూలీలు ప్రయాణిస్తూ ఉంటారు. లోతైన గుంతలు ఏర్పడి నడవడానికి ఇబ్బం దికరంగా ఉండేది. సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అందరూ కలిసి గుంతలను పూడ్చడం జరిగింది. వెంటనే ప్రభుత్వం కల్పించుకుని రోడ్డును నిర్మించాలని తెలియజేశాడు. చాలా అద్వాన పరిస్థితిలో రోడ్డు ఉండడం జరిగింది. కాలు పెడితే కాలు తీయని పరిస్థితిలో రోడ్డు ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. నిత్యం కూలీలు కార్మికులు వెళ్లే బాట ఇంత ధ్వనంగా ఉండడం దారుణం అన్నారు. అసలు పాలకులు ఉన్నారా లేరా అన్న ఆలోచన ఉందన్నారు. పురాతనమైన కట్టడాలు, చారిత్రిక కట్టడాల చుట్టూ రోడ్డు ఎంత దారుణంగా ఉండడం దారుణం అన్నాడు. గొప్పలు చెప్పుకునే పాలకులు మేము అది చేస్తున్నాం. ఇది చేస్తున్నామని చెప్పడం తప్ప అంతర్గత రోడ్లను పట్టించుకోవడం లేదన్నారు. ఏళ్లు గడుస్తున్న ఈ రోడ్డును బాగుచేసే నాథుడే లేదని అన్నాడు. రోడ్ల నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.



గ్రామాలలో ఇలాంటి రోడ్లు గుంతలు ఏర్పడి అనేకం ఉన్నాయని. ప్రభుత్వం వెంటనే పట్టించుకోని గుంతల మయంగా ఏర్పడిన రోడ్లను మరమతు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్ ,నల్ల తీగల శ్రీను టౌన్ కార్యదర్శి సాకి నరసింగం, గుడిసెల కమిటీ కార్యదర్శి తాటికాయల రేణుక, వీరితోపాటు పార్టీ సభ్యులు ముత్యాల కోమల, ఇల్లందుల భారత లక్ష్మి ,గబ్బెట కొమురయ్య, బంగారు చిరంజీవి, ఎండి అలీమ్ ,వెంకటేష్, కాట శ్రీను, రజిత, ఆకోజు సిద్ధూ, బొడ్డు సమ్మయ్య, దుద్దుల స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

### ఏజెన్సీ కల్లు గీత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి స్పందించాలి

### నవంబర్ 8న జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పిలుపు

గోవిందరావుపేట, అక్టోబర్ 28 (మేజర్ న్యూస్ సూర్య): ఏజెన్సీ పేరుతో కల్లుగీత వృత్తిని దెబ్బతీయడం సమంజసం కాదని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. గోవిందరావుపేట మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం కాసాగాని స్వామి గౌడ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుండెబోయిన రవి గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత 25సంవత్సరాల నుండి ఏజెన్సీలో వృత్తి చేస్తున్న కల్లుగీత కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నా రని తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి సొసైటీలను పునరుద్ధరణ చేయాలని, సంక్షేమ పథకాలు అందించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వంలో ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ ఏజెన్సీలో రద్దు చేయబడిన సొసైటీలను పునరుద్ధరణ చేయా లని వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని మాట్లాడడం జరిగిందని వారన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న కల్లుగీత కార్మిక సమస్యల పైన స్పందించకపోవడం సమంజసం కాదని వారన్నారు. 25 సంవత్సరాలుగా ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోకుండా దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని వారన్నారు. తక్షణమే ఏజెన్సీ సమస్యపై ముఖ్యమంత్రి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు అన్నారు. గీత కార్మికులందరికీ గుర్తింపు కార్డులు వృత్తి పింఛను తక్షణమే అమలు



చేయాలని వారు అన్నారు. కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో పోరాటాల కు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కొరకు నవంబర్ 8న ములుగు జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా సదస్సుకు గోవిందరావుపేట మండలం నుండి అధిక సంఖ్యలో గీత కార్మికులు హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమానికి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పంజాల శ్రీనివాసు గౌడ్, జిల్లా కమిటీ సభ్యుడు రంగు సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. సంఘం మండల అధ్యక్షులుగా రుద్రబోయిన మల్లేష్ గౌడ్, కార్యదర్శిగా వత్సవాయి సారయ్య గౌడ్, మండల గౌరవ అధ్యక్షులుగా ధోనికేల రాఘవులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బండపల్లి సాంబయ్య, సహాయ కార్యదర్శిగా చెవుగాని ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులు గా మెరుగు సుధాకర్ గౌడ్, జక్కు వేణుగోపాల్ గౌడ్, జక్కు రాజు గౌడ్, కాసగాని బిక్షం గౌడ్, మద్దెల ఐలుమల్లు గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, జక్కు రాజమొగిలి గౌడ్, పెరుమాండ్ల మొగిలి గౌడ్, అన్నపురం సదయ్య, మాచర్ల రమేష్ గౌడ్, బోడిగే రంజిత్ గౌడ్ తో పాటు 35 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

స్టేషన్ ఘనపూర్,అక్టోబర్ 28,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్టేషన్ ఘనపూర్ మండలాధ్యక్షుడు కోరుకుప్పల రాజు, మండల ప్రధాన కార్యదర్శి ముడిదె రాము ఆధ్వర్యంలో మండల విద్యాధికారి జి.కొమురయ్య మండల వనరుల కేంద్రంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. 2025–26 విద్యా సంవత్సరంకు గాను ఎన్నుకోబడిన నూతన కార్యవర్గ వివరాలను అందించడం జరిగింది.అధ్యక్షుడిగా కోరుకొప్పుల రాజు, ప్రధాన కార్యదర్శిగా ముడిదె రాము, ఉపాధ్యక్షులుగా ఎండి సలావుద్దీన్, రజియా, కార్యవర్గ సభ్యులుగా జీ. రవి ,బి. శ్రీకాంత్ ,బి. స్లీవరాజు ,బి .విజయ్ కుమార్,డి. సైదబాబు, డి.శ్యామల, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా టి కిరణ్, వివోటిటి కన్వీనర్ గా ఆరిఫ్ రియాసిద్దీన్ లు ఎన్నికైనట్లు తెలియజేశారు.అనంతరం మండలంలోని



వివిధ విద్యారంగ సమస్యలపై చర్చించి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అందరూ కలిసి కృషి చేస్తామని తెలియజేశారు.

# భయం నీడన భక్తులు

### పొంచి ఉన్న ప్రమాదం
### సుబ్రహ్మణ్య స్వామి, నవగ్రహాల మధ్య ప్రాకారం పై
### ఊడుతున్న స్లాబు పెచ్చులు
### ఆందోళనలో భక్తులు... పట్టించుకోని అధికారులు

కాళేశ్వరం అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో భక్తులు భయం నీడన పూజలు చేసుకోవాల్సిన పరిస్థితి





ఏర్పడింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం లో అనుబంధ దేవాలయమైన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, నవగ్రహాలు మధ్య ప్రాకారం పై స్లాబు పెచ్చులు ఊడి పడుతుండడం ప్రమాదకరంగా మారుతుంది వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ప్రతి మంగళవారం వందల సంఖ్యలోకాలసర్ప దోష నివారణ పూజలు, నవగ్రహాల వద్ద శని నివారణ పూజలు ఈ ప్రాకార మండపంలో నిర్వహిస్తారు. పూజల సందర్భంగా భక్తులు భయం నీడన ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకముందే నివారణ చర్యలు చేపట్టాలని భక్తులు అధికారులను కోరుతున్నారు.



## కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగవద్దు

### కొత్తగూడ తహసిల్దార్ కే రాజు



కొత్తగూడ, అక్టోబర్ 28 (మేజర్ న్యూస్ సూర్య): ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇంచార్జీలు రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తహసిల్దార్ రాజు అన్నారు. మండలంలోని రైతు వేదికలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సంబంధిత ఇంచార్జీ లకు తీసుకోవల్సిన చర్యల గూర్చి అవగాహన సమీక్ష సమావేశంలో తహసిల్దార్ రాజు మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తేమ శాతం ఆధారంగా, నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని, వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలి, క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను తప్పకుండా సందర్శించి, రైతులకు వచ్చే సందేహాలను నివృత్తి చేస్తూ, అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. గోనే సంచులు ముందుగానే సిద్ధంగా ఉంచాలని, కొనుగోలు కేంద్రంలోని రిజిస్టర్లను పరిశీలించి, వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారిలకు తెలియజేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తే ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్, ఆర్.ఐపరమేష్, ఏఈఓలు,ఏపీఎం శ్రీనివాస్, పి ఏ సి ఎస్ సీఈవో, నల్లపూరి వెంకన్న, జీసీసీ మేనేజర్, జీపీవోలు, సెంటర్ ఇన్చార్జిలు, ట్యాబ్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు బాధ్యత తో పనిచేయాలి

### కమిషనర్ టి.రాజేశ్వర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): నేటి టెక్నాలజీ యుగంలో మారుతున్న కాలానుగుణంగా మార్పు చెంది, ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్ అన్నారు.మంగళవారం మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్ గా విధుల ను నిర్వహిస్తున్న డోలి సంధ్య గ్రూప్ 2లో డిప్యూటీ తాసిల్దారుగా ఖమ్మం జిల్లాకు వెళుతున్న సందర్భంగా మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు సంధ్య వీడ్కోలు- అభినందన సభ కు కమిషనర్ టి.రాజేశ్వర్ అధ్యక్షతన జరిగింది. తొలుత సంధ్యను శాలువా, పూలమాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి, తన ఉద్యోగ నిర్వహణతో పాటు, నేటి పరిశీల కనుగుణంగా టెక్నాలజీని అలవర్చుకొని, ముందుకు సాగాలన్నారు. ఇటు ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా మంచి సేవలను అందించినప్పుడే మంచి గుర్తింపు వస్తుందన్నారు. డోలి సంధ్య, మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్ పనిచేస్తూ, డిప్యూటీ తాసిల్దార్ గా గ్రూప్ టు ఉద్యోగం పొందటం చాలా



సంతోషదాయకమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా సంధ్యను అభినందించారు. అలాగే తోటి ఉద్యోగులు సంధ్యను పూలమాల మరియు శాలువాతో సత్కరించి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, టిపిఓ సాయిరాం, టి.పి.ఎస్ ప్రవీణ్, తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం ప్రధాన కార్యదర్శి సింగు రమేష్, వార్డు ఆఫీసర్లు భారత్ రమేష్, రహమాన్, రంజిత్ రెడ్డి, నవీన్ లు ఉన్నారు.

# గొత్తి కోయ గుడాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

### పిల్లలను పాఠశాలకు పంపించాలి
### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య

తాడ్వాయి అక్టోబర్ 28మేజర్ న్యూస్ సూర్య : గొత్తికోయగూడాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూంజా సూర్య అన్నారు.మంగళవారం మండలంలోని మొండి యాల తోగు గొత్తి కోయ గూడెంలోని పాఠశాల విద్యార్థులతో సరద గడిపి వారితో ముచ్చటించి పాఠశాలలో కావలసిన సౌకర్యాలు వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.రిజర్వ్డ్ ఫారెస్ట్ ప్రాంతంలో జీవనం సాగిస్తున్న బయటి ప్రపంచానికి తీసుకురాలేము కాబట్టి వారికి కావలసిన సౌకర్యాలు వారి వద్దకే వెళ్ళి కల్పించే విధంగా సహకరిస్తామని చెప్పారు.అడవి ప్రాంతంలో పాఠశాలకు వెళ్ళే పిల్లలకు అందరికీ చెప్పులు అందించి జాగ్రత్తగా ఉండాలని పిల్లలకు సూచించారు.అడవి ప్రాంతంలో పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు ఎలాంటి



అవసరాలు ఉన్న సహకరిస్తామని ఎప్పుడైనా నేను సంప్రదించవచ్చని గూడెం ప్రజలకు చెప్పారు.ఈ కార్యక్రమంలో ములుగు మం డల పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ నల్లెల్ల భరత్ కుమార్ ,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు,ములుగు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, ములుగు మం డల యూత్ కాంగ్రెస్ ఉపా ధ్యక్షుడు కాసర్ల రాజు, జానపట్ల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కరెన్సీ రహిత సమాజం

**డిజిటల్ పేమెంట్లపై అవగాహన పెంచుకోవాలి**

**'ఆర్బీఐ ఈ-బాత్' కార్యక్రమంలో 1930 పై విస్తృత ప్రచారం**

**మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్**




గీసుగొండ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) త్వరలో కరెన్సీ రహిత సమాజం రాబోతుందనిరిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం ఇన్చార్జి ప్రిన్సిపల్ చందా రమణాకర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గీసుగొండలో ఈ-బాత్ (ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ అండ్ ట్రైనింగ్) కార్యక్రమం జరిగింది.లీడి డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజు పర్యవేక్షణలో 'ఆన్ లైన్ పేమెంట్ పద్దతులు,బ్యాంకింగ్ సెక్టర్ లో పలు నూతన అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ పాల్గొని విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు.ఇంటర్నెట్ బ్యాంకింగ్,ఫోన్ బ్యాంకింగ్,యూపీఐ పేమెంట్ల పై విద్యార్థులు కూలంకశంగా నేర్చుకోవాలని అన్నారు.భవిష్యత్తులో పారదర్శక పాలనలో భాగంగా కరెన్సీ రహిత సమాజం రాబోతుందని అన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితిలో యూసర్ ఐడీ, పాస్ వర్డ్, పిన్ నంబర్లను ఎవ్వరికి కూడా షేర్ చేయకూడదని అన్నారు.ఆర్బీఐ ప్రతినిధులు సత్యజిత్ ఘోష్, వెంకటరమణ మాట్లాడుతూ యూపీఐ పేమెంట్లలో క్యూ.ఆర్ కోడ్ (క్విక్ రెస్పాన్స్) చాలా ముఖ్యమైనదని, దీనిని అన్ని ఆన్ లైన్ మార్కెటింగ్ సంస్థలు (అమెజాన్, ఫ్లిప్ కార్ట్, బ్లింకిట్ తదితర) వాడుతున్నాయని అన్నారు.విద్యార్థులు తమ పేమెంట్లు, బ్యాంకు ఖాతా వివరాలను తరచూ చెక్ చేసుకోవడం ముఖ్యమని తెలుపుతూ,ఎటువంటి ఫిర్యాదులున్నా 1930 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలియజేయవచ్చని అన్నారు.కొంతమంది పోలీసులని, బ్యాంకు అధికారులమని పరిచయం చేసుకుంటూ డిజిటల్ అరెస్ట్ కు గురి చేస్తున్నారని వారిపై సైబర్ క్రైమ్ పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల టెలి మానస ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్ రాజ్ కుమార్,లైబ్రేరియన్,జాతీయ సేవ పథకం ప్రోగ్రాం ఆఫీసర్ యం.మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక ఉల్లాసం

**- పోలీసుకు మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం**

**- మహబూబాబాద్ సిసిఎస్ డిఎస్పి చంద్రమోహన్**

**- పోలీస్ అమరుల వారోత్సవాల్లో భాగంగా**

**మరిపెడలో షటిల్ టోర్నమెంట్**



మరిపెడ,అక్టోబర్ 28,మేజర్ న్యూస్ (సూర్య):మనిషి దైనందిన జీవితంలో వ్యాయామం అనేది అత్యంత అవసరమని, క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని మహబూబాబాద్ సిసిఎస్ డిఎస్పి చంద్రమోహన్ అన్నారు.పోలీసు అమరుల వారోత్సవాల్లో భాగంగా మరిపెడ మండల కేంద్రంలోని ఆడిటోరియంలో సిఐ రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి పోలీసు,సివిలియన్స్ కు మంగళవారం షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.కాసేపు తోటి సిబ్బంది,సివిలియన్స్ తో షటిల్ ఆడి ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులకు డ్యూటీ నుంచి ఉపశమనం లభించేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. సివిలియన్స్ తో మమేకమైనందుకు ఇదొక మంచి ప్లాట్ ఫామ్ అని అభిప్రాయపడ్డారు.ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని సిఐ రాజ్ కుమార్ గౌడ్ ను కొనియాడారు. దీంతోపాటుగా ఆపద కాలంలో అవసరమయ్యే రక్తదాన శిబిరాలను కూడా నిర్వహించాలని,యువత ఇటువంటి కార్యక్రమాల్లో పాలుపంచుకొని తమ వంతు బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎస్సులు బొలగాని సతీష్, కోటేశ్వరరావు, చిన్న గూడూరు ఎస్సు పిట్ల ప్రవీణ్ కుమార్, దంతాలపల్లి ఎస్సు రాజు, సిరోల్ ఎస్సు సంతోష్ కుమార్,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.




# కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టు బాటు ధర

**- వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి.**

రాయపర్తి,అక్టోబర్ 28(మేజర్ న్యూస్ సూర్య): ప్రభుతం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాగన్నగూడెం, గణేష్ కుంట తండా, మహబూబ్ నగర్,బంధనపల్లి,కొత్తూరు,ఏకే తండా,సూర్య తండ, పెరికేడ్, ఊకల్,గట్టిగల్ పానిష్ తండ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని





ఉద్దేశంతో రైతులకు మద్దతు ధర అందించి ఆదుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధర తోపాటు సన్న వడ్లకు 500 రూపాయల బొనస్ ను అందిస్తుందని తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా నిర్వాహకులు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఎం దాసు, ఏపిఎం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గాదె ఎల్లయ్య చెవ్వ కాశీనాదం, మాందాటి సుదర్శన్ రెడ్డి, మునావత్ రవి, సోమ్లా నాయక్,భద్రు నాయక్,పరమేశ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన

- వరికి బదులుగా ఆయిల్ పామ్,కూరగాయలు సాగు చెయాలి
- జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న విస్తీర్ణం
- పత్తి, మిరపలో అంతర పంటగా మునగ
- బోర్లు, బావులు కింద ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు, మునగ వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు ఎకరానికి లక్షన్నర ఆదాయం
- రైతులు పంట నమోదు చేసుకోవాలి



కేసముద్రం,అక్టోబర్ 28: జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ ఆధికారి జినుగు మరియన్న మంగళవారం కేసముద్రం మండలంలోని పలు గ్రామాలను సందర్శించి రైతులు పంట మార్పిడి ద్వారా మార్కెట్ డిమాండ్ ఉన్న మునగ, కూరగాయలు,ఆకు కూరలు, పూలు, సీతాఫలం, నిమ్మ, జామ, బొప్పాయి, నేరేడు, పనసతో పాటు నూతన పంటలైన అవకాడో, డ్రాగన్ ఫ్రూట్, గాక్, బోడ కాకర మొదలైన పోషకాలు, ఔషధ గుణాలు ఉన్న వీటిని బోర్లు, బావుల కింద సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు తాము సాగు చేస్తున్న ఉద్యాన, మల్బరీ పంటలను రైతు భరోసా పోర్టల్ లో విస్తరణ అధికారుల ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బానోత్ వెంకన్న, మార్కెట్ కమిటీ కార్యదర్శి అమరలింగేశ్వర రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధనసరి ముఖ్య కార్యనిర్వహణాధి కారి గోపాల మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ధారావత్ రాజేందర్, ఉద్యాన విస్తరణ అధికారి బొమ్మగాని రమేష్, మండల రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ నిధులు విడుదల చేయాలి

### నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్..



కేసముద్రం,అక్టోబర్ 28: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎన్యుమరేటర్ ల ద్వారా రాష్ట్ర ప్రజల వ్యక్తిగత, సామాజిక,ఆర్థిక,కులగణన సర్వే వివరాలు సేకరించిన దరఖాస్తులను జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత తో డేటా ఎంట్రీ చేపించి సంవత్సరం గడుస్తున్నా నేటికి వారికి నిధులు విడుదల చేయకపోవడం ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే డేటా ఎంట్రీ చేసిన ప్రయివేట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు ఒక్క దరఖాస్తు ఎంట్రీ చేస్తే రూ.30 చొప్పున చెల్లిస్తామని ఆయా మండలాల ఎంపీడీవో.ఎంపీఓ లు వారికి వ్యక్తిగత లాగిన్ ఐడీ లు కేటాయించి జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూ కేంద్రంలో డేటా ఎంట్రీ చేపించి ఇప్పటికీ వారికి డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. వారితో పని చేయించుకునే సమయంలో అధికారులు పెట్టిన తొందర వారికి నిధులు విడుదల చేపించడంలో నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్తూ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేవిధంగా వ్యవహరిస్తు న్నారని ఆయన మండిపడ్డారు. తక్షణమే జిల్లా కలెక్టర్ ఈ సమస్య పై స్పందించి డేటా ఎంట్రీ చేసిన ప్రభుత్వ, ప్రయివేటు ఆపరేటర్ లకు నిధులు విడుదల చేపించేలా తగు చర్యలు తీసుకోవాలని విష్ణువర్ధన్ విజ్ఞప్తి చేశారు.

## కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

### - జిల్లా ఉపాధ్యక్షులు సైదులు



నెల్లికుదురు అక్టోబర్ 28 మేజర్ న్యూస్(సూర్య) ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా ఉపాధ్యక్షులు ఈసంపల్లి సైదులు అన్నారు. మంగళవారం మండలంలోని మునిగలవీడు గ్రామంలో వ్యవసాయ కార్మికుల సమావేశంలో సైదులు మాట్లాడుతూ గతఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఇందిరమ్మ భరోసా పథకాన్ని ద్వారా వ్యవసాయ కార్మికులకు ప్రతినెల పెన్షన్ ఇస్తానని కూలి బంద్ కింద 12000 చెల్లిస్తామని చెప్పారు. గ్రామపంచాయతీలో మహిళల పేర్లను నమోదు చేసుకుని ఆర్భాటాలు చేయడమే కానీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందని. మండల రెవెన్యూ అధికారులు మరియు లేబర్ డిపార్ట్మెంట్ గ్రామంలో పర్యటించి కనీస వేతనాలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వృద్ధులకు 4000 పింఛన్ మరియు వికలాంగులకు 6000 పెన్షన్ తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు రాబోయే రోజుల్లో వ్యవసాయ కార్మికులను వృద్ధులను వితంతులను వికలాంగులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భూక్య బిక్షపతి,బండ వెంకన్న,సామల మల్లయ్య, వెంకటయ్య, కిష్టయ్య, బీలు,ఎల్లయ్య,బద్రు,లక్ష్మి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఫ్యాన్ల బహుకరణ




దంతాలపల్లి,అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు తాటికొండ సురేందర్ గుప్త తన తల్లి జ్ఞాపకార్థం మంగళవారం పాఠశాలకు రు.14 వేలు విలువచేసే 8 ఫ్యాన్లు బహుకరించాడు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లా వేణు మాధవ రెడ్డి సురేందర్ గుప్త దాతృత్వాన్ని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### తెలంగాణ హమాలీ,మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్




కేసముద్రం,అక్టోబర్ 28: హమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం కేసముద్రం మార్కెట్ యార్డులో అధ్యక్షులు మిట్ట గడుపుల వెంకన్న అధ్యక్షతన ఏర్పాటుచేసిన హమాలీ యూనియన్ బ్రాంచ్ కమిటీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.నిత్యం బరువులు మోసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలు నిత్యం బరువులు మోయడం వలన మోకాళ్ళు,నడుము నొప్పు లతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దుర్భరమైన జీవనం గడుపుతున్నాయని శివారపు శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని,నెలకు 6 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని,పక్కా గృహాలు మం జూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా మిట్ట గడుపుల వెంకన్న, అధ్యక్షులుగా బండి రాజు, ఉపాధ్యక్షులు గుగులోతు లాలు, ప్రధాన కార్యదర్శి బండారి వేంకన్న, సహాయ కార్యదర్శి మేకల రాజు, కోశాధికారి అంగోతు నరేష్,కార్యావర్గ సభ్యులు భూక్యా బిచ్చ,నునవత్ బాలు,ఎన్నికల బ్రహ్మం, తూల్ల యాకయ్యలను ఏకంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కాసు సూరయ్య సీట్ల సంజీవ, సురేష్, శ్రీనివాస్ రెడ్డి,వెంకన్న, ఉప్పలయ్య, కూమార స్వామి,కొడి పర్వతాలు,పిర్నాకి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పీవీ రంగారావు హాస్టల్‌లో ఆత్మహత్య

## - పేరెంట్స్ కమిటీ తీవ్ర ఆందోళన




భీమదేవరపల్లి, అక్టోబర్ 28(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పీవీ రంగారావు రెసిడెన్షియల్ హాస్టల్‌లో 10వ తరగతి విద్యార్థిని శ్రీ వర్షిత ఆత్మహత్యతో సంబంధించి పేరెంట్స్ కమిటీ మంగళవారం సమావేశమై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వర్షిత తల్లిదండ్రులు, బంధువులతో కలిసి జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఈ బాధాకర సంఘటన తిరిగి జరగకుండా ముఖ్యమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వర్షిత మృతి వెనుక ఉన్న కారణాలను పూర్తిగా గుర్తించి, ఆ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో విచ్చిన్న వ్యాఖ్యలు, పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నందున రాజకీయ హస్తాలు ఈ విషయాల నుండి దూరంగా ఉండాలని భరోసా ఇచ్చారు. స్కూల్లో విద్యనభ్యసించేందుకు ఎలాంటి అవాంతరాలుండకుండా చర్యలు తీసుకోవాలని, రాత్రి పర్యవేక్షణ కోసం సిబ్బంది ఎక్కువగా ఉండాలని సూచించారు. సిబ్బంది వారి క్వార్టర్స్‌లోనే ఉండి పిల్లలకు ధైర్యంగా ఉండేందుకు వాతావరణం కల్పించాలని ప్రిన్సిపాల్‌ను పేర్కొన్నారు. వర్షిత తండ్రి తిరుపతి కన్నీళ్ళతో జ్ఞాపకాలను వీడి బాధ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అతనిని పరామర్శించారు. మరోవైపు ప్రజాసంఘాల నాయకులు ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామోజు శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్, ఆవుల రాజయ్య, షేక్ అలీ, లింగన్న, శ్రీరామోజు మొండయ్య, వల్లాల రమేష్, రఘు నాయకుల ప్రదీప్ రెడ్డి, గజ్జల సంజీవ్, పొన్నాల తిరుపతి రెడ్డి, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ పై రైతులకు వ్యవసాయ పనిముట్లు

## మండల వ్యవసాయశాఖ అధికారి వెంకన్న



కేసముద్రం,అక్టోబర్ 28: 2025-26 ఆర్థిక సంవత్సరంకు గాను వ్యవసాయ శాఖలో సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్" (ఎస్ఎంఎ ఎం) పథకం ద్వారా సబ్సిడీలో వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి బి వెంకన్న తెలిపారు. మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ.. రాయితీపై బ్యాటరీ స్ప్రేయర్లు - 197, పవర్ స్ప్రేయర్లు - 36, రోటవేటర్లు - 13,సీడ్ కం ఫర్టి డ్రిల్స్ - 03, డిస్క్ హారో/కల్టివేటర్స్ / కేజ్ వీల్స్ / ఎం బీ-ప్లఫ్స్ - 18, బండ్ ఫార్మర్స్ - 01, పవర్ వీడర్స్ - 01, బ్రష్ కట్టర్స్ - 03 పవర్ టిల్లర్స్ -02, స్ట్రా బౌలర్స్ - 02 అందుబాటులో ఉన్నాయని,ఎస్సీ ,ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం రాయితీతో, మిగతా రైతులకు 40 శాతం రాయితీ పై అందజేయ నున్నట్లు మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి.వెంకన్న తెలిపారు. రాయితీపై వ్యవసాయ పనిముట్లు పొందే రైతులు పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సీ తో పాటు దరఖాస్తు ఫారం నింపి, మండల వ్యవ సాయ కార్యాలయంలో సమర్పించి సద్వినియోగం చేసుకోగలరని,దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 1 నవంబర్ 2025 అని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న తెలిపారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సైకిల్ ర్యాలీ




బయ్యారం మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 28 : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బయ్యారం పోలీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీలో సీఐ రవి కుమార్,ఎస్ఐలు తిరుపతి,మైబుబితో పాటు,యువత,చిన్నారులు,,పోలీస్ సిబ్బంది ఉత్సహంగా పాల్గొన్నారు.ఈ సైకిల్ ర్యాలీ స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించారు.పోలీస్ స్టేషన్ నుండి గాంధీ సెంటర్ మీదుగా మెయిన్ రోడ్డు లోని అంబేద్కర్ సెంటర్ నుండి మళ్ళీ తిరిగి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో పోలీస్ అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తు ఉత్సహపర్చారు.ఈ సందర్భంగా సీఐ రవి కుమార్ మాట్లాడుతూ ప్రతి రోజు సైక్లింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని,అలాగే పోలీస్ అమర వీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ ర్యాలీ లో హెడ్ కానిస్టేబుల్స్ పాపారావు,స్వరన్, కానిస్టేబుల్స్ మాగ్బుల్ పాషా,సుబ్రమణ్యం, కోటేశ్వరరావు, హరిదాస్, మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక సమస్యలపై కళాజాత ప్రదర్శన





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 28 : బయ్యారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వెంకట్రామపురం గ్రామంలో మూఢనమ్మకాలు,మహిళలపై అత్యచారాలు,వేధింపులు, డయల్100,బాణామతి తదితర అంశాలపై కళాజాత బృందం అవగాహన కల్పించింది.ఈ సందర్భంగా సీఐ రవి కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలు,ఈవ్ టీజింగ్,గంజాయి, ఆన్లైన్ గేమింగ్,సీసీ కెమెరాల ప్రాధాన్యత,మహిళలు-చిన్నారుల రక్షణ,సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అపరిచిత వ్యక్తులు,అనుమానిత వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని ఎస్సై తిరుపతి సూచించారు.అనంతరం కళాజాత బృందం తన ప్రదర్శనల ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాజాత ఇంచార్జ్ వడ్లకుండ సతీష్, మదాకు తిరుపతి,మచ్చ పృథ్వీ రాజ్,హెడ్ కానిస్టేబుల్ స్వరన్ కుమార్,కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పార్థివదేహానికి నివాళులు కుటుంబానికి పరామర్శ

## - టీపీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్

దేవరుప్పుల అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని పడమటి తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు జాటోత్ రవి నానమ్మ జాటోతు జమ్లి మరణించగా మంగళవారం వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన టీపీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్. ఈ కార్యక్రమంలో వారి వెంట పడమటి తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోతు వీరన్న ఎస్టీ సెల్ దేవరుప్పుల మండల అధ్యక్షుడు భూక్యా సజ్జన్ నాయక్ నాయకులు బానోతు భాస్కర్ బానోతు రామచంద్రు లకావత్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బోడ యాకన్న పొట్టిగుట్ట తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు సునావత్ నరసింహ దేవరుప్పుల మండల ఎస్టీ సెల్ యూత్ అధ్యక్షుడు గుగులోతు నరేందర్ నాయక్ పడమటి తండా గ్రామ నాయకులు జాటోతు నవీన్ నాయక్ జాటోతు రాంచంద్రు జాటోతు పర్పు మూడ రమేష్ గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పెద్దినేని

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ 28. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వర్‌రావు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రతి నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై తెలంగాణ అభివృద్ధికి పాటుపడాలని అందుకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పెద్దినేని వెంకటేశ్వర్‌రావు ఆకాంక్షించారు.



# మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత

## - ఆపదలో మేమున్నామంటూ భరోసా ఇచ్చిన దోస్తులు



పెద్దవంగర, అక్టోబర్ 28, (సూర్య న్యూస్): ఆపదలో మేమున్నామంటూ చనిపోయిన మిత్ర కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక చేయూతనందించారు. వారు ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టు నీడలో కలిసి చదువుకున్న వారిలో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా మేమున్నామనే ఆర్థిక భరోసాను కల్పిస్తున్నటువంటి కొడకండ్ల ఉన్నత పాఠశాలలో 2023-24 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులలో పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామానికి చెందిన తోటి మిత్రుడు జిన్న రామానుజం (38 )ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా అతని భార్య రమకు మిత్రుల నుండి సేకరించిన 19500 రూపాయలను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా బాల్యమిత్రుడు మహేందర్ మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికన్న మిన్న ఏదీ లేదని, కష్టసుఖాలలో పాలుపంచుకునే ఏకైక వ్యక్తి ఒక స్నేహితుడు మాత్రమేనని, మా అందరి మధ్యలో నుండి రామానుజం దూరం కావడం, అతని చెరగని స్మృతులను మరిచిపోలేకపోతున్నామని గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో మిత్రులు ఎండి షన్నా, శ్రావణ్,నాగరాజు కృష్ణ, పూలమ్మ, రాము, సమ్మయ్య, జంపయ్య, మల్లయ్య, అశోక్, శైలజ, అనసూయ ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 28 మేజర్ న్యూస్) : జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా కార్తీక దీపాలంకరణను 108 దీపాల అలంకృతితో ఏర్పాటు చేసిన నందీశ్వర శివున్ని భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి దీపాల ఒత్తులు వెలిగించి ఆలయ ప్రాంగణంలో అమ్మవారిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పూజారి మాట్లాడుతూ కార్తీక మాసంలో వ్రతం ఆచరించడం వల్ల సకల పాపాలు తొలగిపోయి కుటుంబంలో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని కార్తీక పురాణ అధ్యాయాలు కథ విన్నా చదివిన విశేషమైన పుణ్యఫలం దక్కుతోందని అన్నారు. దేవాలయ ప్రాంగణం హర హర మహాదేవ శంభో శంకర.....ఓంకార నాదంతో మార్మోగిపోయింది. మట్టి ప్రమిదల్లో భక్తులు దీపాలను వెలిగించి ఆలయ ప్రాంగణంలో తమ భక్తిని చాటుకున్నారు. శివకేశవులకు ప్రీతికరమైన కార్తీక మాసంలో భక్తులు విశేష పూజలు నిర్వహించడం మన సాంప్రదాయకంగా వస్తుంది. పూజ అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కటాక్షాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజలో కూర్చున్న దంపతులు దూడల రమేష్- శోభారాణి భక్త బృందం లగిశెట్టి పద్మావతి, దూడల నిషిత, తూముకుంట్ల వెంకట నర్సింహారెడ్డి, పెండ్లి సత్తిరెడ్డి, దోసపాటి శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, గట్టు రాధాకృష్ణ, అయిత జయరాములు, లకావత్ స్వామి, అనంతరాములు, రాంచంద్రారెడ్డి, తూముకుంట్ల విజయ, పోగుల కవిత,దోసపాటి శ్రీలక్ష్మి, కన్న జ్యోతి, మాదారపు కల్పన, ఆలేటి పద్మ,సంబోజు జ్యోతి,కందాటి సునీత, గూడేల్లి సంధ్య,బోగ మౌనిక, భాగ్యలక్ష్మి, స్వర్ణలత,నిరోషా పాల్గొన్నారు.

# విద్యార్థులతో ఓపెన్ హౌస్‌ను ప్రారంభించిన కలెక్టర్



జనగామ టౌన్ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : జనగామ పట్టణ ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తున్న పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా గాయత్రీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ను మంగళవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు.ఈ ఓపెన్ హౌస్ విక్షించేందుకు నగరంలోని పలు విద్యా సంస్థల నుండి వచ్చిన విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధులు, వారు వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, వాటి పనితీరు, అలాగే బాంబు డిస్పొజల్, డాగ్ స్క్వాడ్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది చిన్నారులకు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమం కన్నా సమాజ క్షేమం కోసం నిరంతరం శ్రమించేది పోలీసులు మాత్రమేనని, పోలీసులను మీ స్నేహితులుగా భావించాలని, ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను మరువద్దని తెలిపారు. ఈ కార్యక్రమం లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండేరి చేతన్, సిఐ సత్యనారాయణ, ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# మొంథా తుఫాను నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి


## – మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్



గూడూరు అక్టోబర్ 28 మేజర్ న్యూస్ ( సూర్య) : మొంథా తుఫాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ శాఖ (ఐఎండి) భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించిన నేపథ్యంలో రైతులు వరి కోత యంత్రాల (హార్వెస్టర్) యజమానులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోవర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉన్నందున, ఇప్పటికే పంటలు కోతకు సిద్ధంగా ఉన్న రైతులు తాత్కాలికంగా కోత పనులను వాయిదా వేసుకోవడం ద్వారా ధాన్యం నాణ్యతను కాపాడుకోవచ్చని వర్షాలు తగ్గిన తరువాత మాత్రమే కోత పనులు ప్రారంభించాలన్నారు.రైతులు వాతావరణ సూచనలను గమనిస్తూ వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని. అవసరమైన సమాచారం కోసం రైతులు తమ వ్యవసాయ విస్తరణ అధికారులు ను సంప్రదించవచ్చని ఆయన అన్నారు.

# సుపరిపాలన కోసమే సమాచార హక్కు చట్టం

- పౌర సేవలలో పారదర్శకత సమాచార హక్కు చట్టంతో సాధ్యం
- ప్రతి పౌరుడు ఈ చట్టంతో సమాచారం తెలుసుకునే అవకాశం



మరిపెడ,అక్టోబర్ 28,మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వ సేవలలో పౌరులు సమాన లబ్ధి పొందడం కోసం,పరిపాలన పారదర్శకంగా నిర్వహించడానికి 2005లో సమాచార హక్కు చట్టాన్ని ప్రభుత్వాలు తీసుకొని రావడం జరిగిందని,ఈ చట్టాన్ని ఉపయోగించి సమాజంలోని ప్రతి పౌరుడు ప్రభుత్వాలు పరిపాలనలో భాగంగా చేసే ఖర్చులు,సంక్షేమ పథకాలు,పౌర సేవలు తదితర అంశాలకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారం తెలుసుకొనే వీలు ఉంటుందని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఉమారాణి అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పరిధిలోని ఆర్లగడ్డ తండా స్టేజి వద్ద ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల(బాయ్స్)లో ఉన్నత అధికారుల ఆదేశాలతో కళాశాల ప్రిన్సిపాల్ కె. ఉమారాణి అధ్యక్షతన సమాచార హక్కు చట్టం 2005 పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఈ చట్టాన్ని ఉపయోగించి తమ పరిధిలోని ప్రభుత్వ విభాగాలు చేస్తున్న అభివృద్ధి పనులు,ఖర్చుల వివరాలు,ప్రభుత్వ సేవలకు సంబంధించిన అంశాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై క్విజ్,పోస్టర్ ప్రజెంటేషన్ పై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. క్విజ్ కాంపిటీషన్లో మొదటి బహుమతిని బీకాం ఫైనల్ ఇయర్ విద్యార్థి జీ అరుణ్,పోస్టర్ ప్రజెంటేషన్ లో మొదటి బహుమతిని ఎంపీసీ సెకండ్ ఇయర్ కి చెందిన విద్యార్థి వి గణేష్ లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.విజయశాంతి,ఐక్యుఏసి ఇంచార్జ్ డాక్టర్ వి.సరిత,ఏఓ భూక్య బొజ్యా,లైబ్రరీ ఇన్చార్జి గోపి,నరేందర్,సిబ్బంది,విద్యార్థులు, పాల్గొన్నారు

# ఇసుక ట్రాక్టర్ల అడ్డగింత

- టోకెన్ల పేరుతో అడ్డగోలు రవాణా
- ఇందిరమ్మ ఇండ్ల పేరిట రైతుల భూముల కింద ఇసుక రవాణా అరికట్టాలి
- పగలు టోకెన్లు రాత్రిళ్ళు అక్రమ రవాణా చేస్తున్న అక్రమార్కులు
- రైతుల భూముల కింద ఇసుక తొడడం తో భూగర్భ జలాల అడగంటుతున్నాయి



బచ్చన్నపేట అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) : మండలం లోని పోచన్నపేట గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల పేరిట రైతులు సాగు చేసుకుంటున్న భూముల కింద ఇసుక రవాణా చేయడం పై గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.. అడ్డగోలుగా పగలు రాత్రి తేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక రవాణా రవాణా చేస్తూ, రైతుల భూముల నుండి ట్రాక్టర్లు విచ్చలవిడిగా రవాణా చేయడమే గాక, ఇందిరమ్మ ఇండ్ల పేరు తో కొంతమంది పక్క ఊర్లకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని, మండలంలోని ఇతర గ్రామాల కు కూడా ఇసుక తరలించొచ్చు అని మండల రెవెన్యూ అధికారులు టోకెన్లు ఇవ్వడం సరికాదని, కొంతమంది టోకెన్ల పేరుతో అక్రమ రవాణా చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని,ఇసుక రావాణకు అధికారులు రైతులకు ఇబ్బంది లేకుండా పంట పొలాలు లేని చోట పరిశీలించాలి అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేసి ఇసుక ట్రాక్టర్ల ను అడ్డుకొని రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేశారు. అనంతరం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వంశీ కృష్ణ ఘటన స్థలానికి వచ్చి రైతులకు ఇబ్బంది కలగ కుండా చూడాలని చెప్పడంతో పాటు టోకెన్ కు రెండు ట్రిప్పులు మాత్రమే రవాణా చేయాలని, అడ్డగోలుగా తరలిస్తే కఠిన చర్యలుంటాయని అన్నారు. కార్యక్రమం లో రైతులు తుప్పతి బాలరాజు,రెంట సమేష్, తుప్పతి శ్రీనివాస్, బండ ఐలయ్య,నాగయ్య, రాములు పాల్గొన్నారు.



# విద్యార్థులు బాగా చదవాలి

- మీ ఆరోగ్య పరిరక్షణకె హెల్త్ కార్డు
- డాక్టర్ గంపల హరికృష్ణ




కొడకండ్ల,అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల, మండలం లోని ముంద్రాయి గ్రామంలో ఉన్నటువంటి ఎం జె పి స్కూల్ సందర్శించి విద్యార్థినిలకు ఆరోగ్య పరంగా ప్రభుత్వం ఉన్నత మైన చదువు,మెరుగైన పౌష్టికాహారం అందిస్తున్నదని మండల వైద్య అధికారి డాక్టర్ హరికృష్ణ అన్నారు. కొడకండ్ల మండలంలోని మొంద్రాయిగ్రామంలో ఉన్న ఎం జె పి విద్యార్థులకు మంగళవారం. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ హెల్త్ కార్డు ఇచ్చామని దానిలో నమోదు చేసిన పరీక్షలన్నీ చేస్తారని డాక్టర్ తెలిపారు.

# హాలో విద్యార్థి చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేద్దాం

- ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు, అధ్యాపకుల అవస్థలు
- బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పందెనబోయిన మధు



దేవరుప్పుల అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే యాజమాన్యాలకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేడు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపడుతున్న హాలో విద్యార్థి చలో కలెక్టరేట్ కార్యక్రమంలో విద్యార్థులంతా పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ దేవరుప్పుల మండల అధ్యక్షుడు పందెనబోయిన మధు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 22 నెలలుగా రాష్ట్రంలోని విద్యాసంస్థలకు ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వడమే లేదని, రీయింబర్స్‌మెంట్ బకాయిలు అందక విద్యార్థులు, అధ్యాపకులు తీవ్ర ఇబ్బందుల పాలువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు నష్టాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అప్పులతో కాలేజీలను నడుపుతున్నారని పనిచేసే సిబ్బందికి సరిగా జీతాలు అందడం లేదని, ఆయా సిబ్బంది కుటుంబాలు ఆర్థికంగా చాలా కష్టాలను అనుభవిస్తున్నారని తెలిపారు. విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని కాలేజీ యాజమాన్యాలు భీష్మించుకుని ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఫీజు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని మెలిక పెడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఒరిజినల్ సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల కుటుంబాలు నగలు, ఆస్తులు తాకట్టు పెడుతున్నారని తెలిపారు. విద్యాశాఖ బాధ్యతలను స్వయంగా చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టించుకోకపోవడంతో ప్రైవేటు కాలేజీల వ్యవస్థ కుప్పకూలిపోతున్నదని అన్నారు. కాలేజీలు బంద్ పాటిస్తామని యాజమాన్యాలు బెదరిస్తే.. రూ.600 కోట్లు దసరాకు ఇస్తామన్న సర్కారు. దీపావళి వెళ్లిపోయినా రూపాయి కూడా విడుదల చేయలేదని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో సీఎం రేవంత్‌రెడ్డి చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. నేడు జరిగే హాలో విద్యార్థి చలో కలెక్టరేట్ కార్యక్రమంలో విద్యార్థులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం

- హాజరైన సుధా స్కూల్ విద్యార్థులు
- పోలీస్ ఫంక్షన్ గురించి విద్యార్థులకు వివరించిన పాలకుర్తి పోలీస్ అధికారులు




పాలకుర్తి అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) : పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కేంద్రంలోని సుధా హైస్కూల్ విద్యార్థులు హాజరుకాగా.. సిఐ జానకిరామ్ రెడ్డి,ఎస్సైలు పవన్ కుమార్ లింగారెడ్డి,యాకూబ్ హుస్సేన్ లు విద్యార్థులకు పోలీస్ ఫంక్షన్ గురించి వివరించారు. వైర్లెస్ విధాన కమ్యూనికేషన్, సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్, షీ టీమ్, డయల్ 100, డ్రగ్స్ నిర్మూలన, ట్రాఫిక్ రూల్స్ తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది




హెడ్ కానిస్టేబుళ్లు సోమిరెడ్డి, రవీందర్, సంపత్ కుమార్, కానిస్టేబుళ్లు యాకన్న, రాజ్ కుమార్, అశ్విని, ప్రశాంత్, రోహిత్ సుధా స్కూల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయలేని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం

- నిరసనగా బిజెపి శ్రేణుల ర్యాలీ
- ఎమ్మార్వోకు మెమోరాండం సమర్పణ

శాయంపేట, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ సూర్య : ఎన్నికల సమయంలో ఆరోగ్యారెంటీల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన మహిళను అమలు చేయడంలో చేతగానితనాన్ని ప్రదర్శిస్తుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బిజెపి కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తపరుస్తూ ర్యాలీగా వెళ్లి మండల తాసిల్దార్ కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి న వంద రోజుల్లోనే ఆరోగ్యారెంటులతో పాటు 420 దొంగ హామీల నెరవేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్నారని, అధికారం చేతికి వచ్చాక ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే రైతులను, మహిళలను, వృద్ధులను, నిరుద్యోగ యువతను, అన్ని వర్గాల ప్రజల నమ్మకాన్ని మమ్ము చేసిందని అధికారమే ప్రధమావధిగా ప్రజల నమ్మకాన్ని వమ్ముచేసి ప్రజా పాలన పేరుతో రేవంత్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు ప్రజలను కల్లబొల్లి మాటలతో మోసం చేయకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేయాలని చూస్తే బిజెపి పార్టీ ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రతి గ్రామం, ప్రతి వాడలో ప్రజలకు అర్థమయ్యేలా ఎత్తి చూపెడతామని హెచ్చరించారు. రాష్ట్రాన్ని ఏలుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని, ప్రజాధనాన్ని కార్యకర్తలకు దోచిపెడుతూ కార్యకర్తలు ఆర్థికంగా బలపడే విధంగా పాలన సాగిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సీనియర్ జిల్లా నాయకులు బాసని విద్యా సాగర్, వనం దేవరాజు, కోడెపాక సంజీవరావు, నాయకులు గడ్డం రమేష్, కోమటి రాజశేఖర్, రాకేష్ రెడ్డి,లాడే శివ, భూతం తిరుపతి, మామిడి విజయ్, మునుకుంట్ల చంద్రమౌళి, పున్నం సాంబయ్య, కన్నెబోయిన రమేష్, మంద మధు, చెక్క దినేష్, ఎర్ర తిరుపతిరెడ్డి, గొలుసు రాజు, పాల్గొన్నారు.



## శ్రీ సోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం



పాలకుర్తి అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) శ్రీసోమేశ్వర లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కార్తీక దీపోత్సవం వైభ వంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. దీపోత్సవంలో పాల్గొన్న మహిళలకు తాంబూలం, ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది ముంజ రాములు,భక్తులు పాల్గొన్నారు.

## గార్ల నూతన ఎస్ఐగా సాయికుమార్ బాధ్యతలు స్వీకరణ




గార్ల అక్టోబర్ 28 మేజర్ న్యూస్ ( సూర్య ) గార్ల మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఐ గా సాయి కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ ఐ రియాజ్ పాషా బదిలీపై వెళ్లారు. ఎస్ ఐ సాయికుమార్ ఇంతకుముందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విధులు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్ ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నడికుడ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : నడి కూడ మండలం రామకృష్ణాపురం గ్రామంలో పౌర సరఫరాల సంస్థ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఏ గ్రేడ్కు రూ. 2389, కామన్ రకానికి రూ.2369ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17శాతం మాయుచర్ ఉండాలి అని అన్నారు.

# ఓటు చోరీపై ప్రజలకు అవగాహన



కాజీపేట అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) హన్మకొండ జిల్లా కాజీపేట మండలంలోని 47 డివిజన్ బాపూజీనగర్ లో ఓటు చోరీ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి న్యాయ పోరాటానికి మద్దతుగా సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమం ఏఐసీసీ ఆదేశాల మేరకు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సూచనలతో 47 డివిజన్ బాపూజీ నగర్ నుండి డీజిల్ కాలనీ వరకు ప్రజలకు మన ఓటు ఏ విధంగా చోరీ చేస్తున్నారు అన్న విషయంపై అవగాహన కల్పించి, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. 47 వ డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హన్మకొండ జిల్లా జనరల్ సెక్రెటరీ ఇప్ప శ్రీకాంత్, తమ్ముడి మధు-మానస, మైసారపు సెరిల్ లారెన్స్, 47 వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కొమరవెల్లి రమేష్, మైనారిటీ జనరల్ సెక్రటరీ మహమూద్ బిలాల్, తిరుపతి, శ్రీనివాస్, గరిక శివకృష్ణ, వెంపటి నాగ మల్లేష్, బర్ల రాజ్ కుమార్, దొంగల కుమార్ యాదవ్, ఇమ్మడి రవి, సిలుగూరి మల్లికార్జున్, గోనెల అనిల్ కుమార్, మహమూద్ అలీముద్దీన్, దార్ల రాజ్ కుమార్, సంగాల ప్రదీప్ కుమార్, మహమ్మద్ మజారుద్దీన్, దయాసాగర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ బృంద గీతాల పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



హసన్ పర్తి, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య) హైదరాబాద్ లో నిర్వహించిన భారత్ వికాస్ పరిషత్ రాష్ట్రస్థాయిలో జాతీయ బృంద గీతాల పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన వరంగల్ నాగార్జున ప్రైమ్ స్కూల్ విద్యార్థులకు పాఠశాల ప్రాంగణంలో మంగళవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులందరూ హాజరైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బి.వి.పి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థులు తమ ప్రతిభ ద్వారా ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు తమకు నచ్చిన రంగంలో రాణించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కే. సత్యనారాయణ, కోశాధికారి బి. వెంకటరెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ ఎ.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, కోచ్ రాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు. రీజినల్ ఫోక విభాగంలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులందరికీ శాలువాలు కప్పి మొమెంటులతో సత్కరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ



## - కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

లింగాలఘణపూర్ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపూర్ మండల కేంద్రంలోనీ నెల్లుట్ల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని సరిపడా టార్పాలిన్ లు, తేమ కొలిచే యంత్రాలు మొదలగునవి సమకూర్చమన్నారు కొనుగోలు అయిపోయిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాగ్ చేసిన మిల్లు కి తరలిస్తున్నారని రైతుల కు త్వరగా నగదు చెల్లించేందుకు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో వివరాలను నమోదు చేస్తున్నారన్నారు. అన్ని ధాన్యం కొనుగోలు సెంటర్ లను ఆన్లైన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని వరికోత ల ఆధారంగా ఫిజికల్ గా కుడా అన్ని వసతులతో ప్రారంభించేందుకు కొనుగోలు సెంటర్ లు సిద్ధం గా ఉన్నాయన్నారు. తుఫాను నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరించినందున రైతులు అందుకు అనుగుణం గా వరి కోత లను చేసి కొనుగోలు సెంటర్ లకు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ రవీందర్, శ్రీనివాస్ గౌడ్, స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.





# పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల ర్యాలీ ఘననివాళి





గూడూరు అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య ) మంగళవారం రోజున మండల కేంద్రంలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గూడూరు సిఐ సూర్య ప్రకాష్ ఎస్సై గిరిధర్ రెడ్డి పోలీస్ సిబ్బంది అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మహమ్మద్ ఖాసిం వాంకుడోత్ కొమ్మాలు అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న ప్రధాన కార్యదర్శి ముక్తావరం సత్యనారాయణ ఉపాధ్యక్షులు మండల వెంకటేశ్వర్లు ఊకె లక్ష్మయ్య కోశాధికారి బత్తుల శ్రీనివాస్ సహాయ కార్యదర్శి నునావత్ వీరన్న ప్రచార కార్యదర్శి వాంకుడోత్ గోపీనాథ్ సలహాదారులు కన్న వెంకన్న సంఘపు స్వామి బట్టు సారయ్య, మెరుగు మహేష్ గజ్జి మల్లయ్య, జన్ను సారయ్య,సారయ్య మండల మల్లేష్,వెంకట్ రెడ్డి, శివరాత్రి రాజు, పాల్గొన్నారు

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

- అగ్రంపాడు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం



ఆత్మకూరు అక్టోబరు 28, మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతల గద్దె వద్ద అగ్రంపాడు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జాతర సమయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు. అమ్మవార్లని గద్దెల మీదికి తీసుకువచ్చే సందర్భములో జాతరలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. త్రాగునీరు, క్లోరినేషన్ చేయుట, 108 వాహనం అదుబాటులో ఎల్లప్పుడు వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. భక్తుల వాహనాలు పార్కింగ్ చేయుటకు స్థలం, చలవ పందిళ్ళు, క్యూలైన్స్, భోజన సౌకర్యం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయటం తదితర అంశాలపై చర్చించారు. చేతి పంపులు మరియు బోర్వెల్స్ రిపేర్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, రోడ్ల పక్కన చెట్లను తొలిగించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు ఏర్పాటు చేయడం దేవాలయ జాతర ప్రాంగణము, వాహనాలు పార్కింగ్ స్థలములలో లైటింగ్ ఏర్పాటు మరియు అమ్మవార్ల గద్దెల చుట్టూ లైటింగ్ డెకరేషన్ ఏర్పాటు చేయటంనిరంతర విధ్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ పి .నారాయణ, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సునీత, ఈవో నాగేశ్వరరావు, మండల తహసిల్దార్ ఎన్. జగన్ మోహన్ రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాస్ రెడ్డి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. జాతర ఏఈ నాగేశ్వరరావు ను ఆర్టిసి ఆర్ఎం తో మాట్లాడించాలని ఎమ్మెల్యే పట్టబట్టారు. ఎక్సైజ్ సీఐ గైరాయిజరు పై ఎమ్మెల్యే మండిపడ్డారు .చుట్టుపక్కల భూములు గల రైతులు నష్ట పరిహారాన్ని పెంచాలని ఎమ్మెల్యేను నిలదీశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుదాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసిలు కక్కెర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి, మాజీ సర్పంచులు కంచె రవికుమార్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, ప్రచార కార్యదర్శి అలువాల రవీ, నాయకులు బోరిగం స్వామి, ఎగితే లింగయ్య, ఉడుత మహేందర్, ముద్ధం కృష్ణంరాజు, కంది కమలాకర్ రెడ్డి, బోరిగం ప్రభాకర్, ఎండి కాజా, మండల సమన్వయ సభ్యులు ముద్ధం సాంబయ్య, ఎనక తల రవీందర్, ధర్మేందర్, ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు



# త్రికూటేశ్వర ఆలయంలో మూడు రోజుల మహోత్సవాలు



భీమదేవరపల్లి, అక్టోబర్ 28(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలోని పురాతన కాకతీయుల కాలం నాటి శ్రీ త్రికూటేశ్వర ఆలయంలో మూడు రోజుల ఘన మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి దశలో ఉన్నాయి. ఈనెల 5, 6, 7 తేదీలలో జరిగే ఈ వేడుకల్లో ధ్వజస్తంభ ప్రతిష్ట, శ్రీ విష్ణుమూర్తి, నవగ్రహ విగ్రహాలు, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాల ప్రతిష్టతో పాటు వివిధ పూజా కార్యక్రమాలు వైభవంగా జరుగనున్నాయి. మంగళవారం ఆలయ ప్రాంగణంలో మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు సమక్షంగా పాల్గొన్నారు. భక్తులు మహోత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని దేవతాను గ్రహం పొందాలని ఆకాంక్షించారు. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ ఆచార కార్యక్రమాలు గ్రామంలో సాంప్రదాయ వాతావరణాన్ని సృష్టిస్తాయని ఆలయ కమిటీ స్పష్టం చేసింది.

# రవీందర్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



దేవరుప్పుల అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రవీందర్ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల నాయకులు మంగళవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి వైస్ చైర్మన్ ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు రవీందర్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యం పరిస్థితి కుదుతపడే వరకు ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు భూక్య సజ్జన్ నాయక్ ఇనుముల నాగరాజు వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు రతన్ జీ నునావత్ నరసింహ బోడ యాకన్న భూక్య యాద నాయకులు బానోతు భాస్కర్ ధరావత్ కీమా ఎస్టీ సేల్ మండల యూత్ అధ్యక్షుడు గుగులోతు నరేందర్ సోషల్ మీడియా కో-ఆర్డినేట్ ధరావత్ బీకోజి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



గార్ల అక్టోబర్ 28 మేజర్ న్యూస్ ( సూర్య) : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక నెహ్రూ సెంటర్ లో ఏర్పాటు చేయగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద ఇంటికి సంక్షేమ పథకాలు అందించడం లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ వేడుకల్లో పి ఎ సి ఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి మండల అధ్యక్షులు రామరావు హతి రామ్ భూఖ్య నాగేశ్వరావు తోడేటి శ్రీను గౌడ్ బాపనపల్లి సుందర్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన యువకులు

- రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచిన ఆత్మకూరు యువకులు



ఆత్మకూరు అక్టోబరు 28, మేజర్ న్యూస్ సూర్య : మంగళవారం పరకాల డి పి ఆర్ గార్డెన్లో పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం సందర్భంగా పరకాల డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఆత్మకూర్ సిఐ సంతోష్ ఎస్సై తిరుపతి ల ఆధ్వర్యంలో రక్తం దానం చేసిన ఎన్ హెచ్ ఆర్ సి ఆత్మకూర్ మండల అధ్యక్షుడు కలకోట్ల రాజేష్ ,ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండలంలోని పలు గ్రామాల యూత్ నాయకులు పాల్గొన్నారన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలి

- కాంగ్రెస్ మండల నాయకులు మిరియాల కుమార్



ఆత్మకూరు అక్టోబర్ 28, మేజర్ న్యూస్( సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మిర్యాల కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు ,నియామకాలు నినాదంతో విద్యార్థులను, యువకులను, ప్రజలను ఏకం చేసి 1200 మంది బలిదానం తో తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత నీళ్లు ,నిధులు పేరున లక్ష కోట్లు కొల్లగొట్టారు. నియామకాల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులకు మూడు సంవత్సరాల వయోపరిమితి పెంచి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారు. అలాగే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కూడా దొంగ ఏజెన్సీలకు ఇచ్చి రాష్ట్రంలో ఉన్నటువంటి చదువుకున్న యువకులకు తీవ్ర అన్యాయం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి. అలాగే నకిలీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తీసివేయాలి అని మిర్యాల కుమార్ డిమాండ్ చేశారు.